పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 13 సంచిక : 57 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 31 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :57 PAGES :8 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : VISAKHAPATNAM SAT 31 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం

- యూసీసీ అమలు చేస్తాం
- 30 ఏళ్ల వరకు ఎస్పీకి అధికారం లేదు
- రామభక్తులపై కాల్పులను గుర్తుచేసిన షా
- ఓటు చోరీపై చర్చకు సిద్ధం
- యూసీసీపై దేశవ్యాప్త చర్చ

కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై కీలక నిర్ణయం

- మధ్యవర్తిగా జస్టిస్ దేశాయ్ నియామకం
- ఇరుపక్షాల అంగీకారంతో నిర్ణయం
- పరిష్కారానికి నిపుణుల సహకారం
- మధ్యవర్తిత్వానికి పూర్తి సహకారం
- నాలుగు వారాల తర్వాత సమీక్ష
- విచారణ నిలిపివేతకు గతంలో నిరాకరణ

1న పుర పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా

- 36,351 మందితో బందోబస్తు
- 12,244 కేంద్రాల్లో 1న ఉదయం 7 గంటల నుంచి పోలింగ్
- 1.03 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు

అమరావతి

నవంబర్ 1న జరగనున్న వంద పట్టణ స్థానిక సంస్థల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా 36,351 మంది పోలీసు సిబ్బందిని మోహరిస్తోంది. పోలీసు సిబ్బందితో పాటు డ్రోన్లు, సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతర నిఘాకు చర్యలు తీసుకుంటున్నారు. వివిధ జిల్లాల్లో 671 పోలింగ్ కేంద్రాలను అత్యంత సున్నితమైనవిగా గుర్తించి వాటి వద్ద 3,355 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. మరో 1,233 సున్నిత కేంద్రాల కోసం మరో 4,943 మందిని సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వివరాలు 2లో..

తుపాను బాధితుల కష్టం తెలుసు..

ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం

- సీఎం చంద్రబాబు భరోసా
- పశ్చిమగోదావరి జిల్లాల్లో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- తుపాను బాధితులను ఆదుకుంటామని, పంటల బీమాతో ధీమా కల్పిస్తామని హామీ
- 15 వేల విద్యుత్ స్తంభాలు కూలాయని, సరఫరా పునరుద్ధరణకు చర్యలు
- తుపాను నష్టం ప్రాథమికంగా రూ.4,600 కోట్లుగా అంచనా
- బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ
- అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధుల విడదల

అమరావతి

'అర్నబ్' తుపాను సృష్టించిన బీభత్సం వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. నీట మునిగిన పంటలతో కన్నీరు పెడుతున్న రైతులు, తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న కొబ్బరి రైతులు, జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను వివరాలు 2లో..

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- బద్రీనాథ్ నుంచి బయల్దేరిన కాసేపటికే గాల్లో సంబంధాలు కోల్పోయిన విమానం
- మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు
- ప్రమాదం నేపథ్యంలో ట్రాన్స్ భారత్ ఏవియేషన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత
- వరుస ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ సీఎం హరీశ్ రావత్

నవంబర్ 20 వరకు గడువు పొడిగింపు

- 30న తుది ఓటర్ల జాబితా
- ఈసీ తాజా ఉత్తర్వులు జారీ
- వివేక్ యాదవ్ వెల్లడి
- ఆరు రాష్ట్రాల్లో సవరించిన షెడ్యూల్
- అధికారుల అభ్యర్థనతో గడువు పెంపు
- ఢిల్లీకి డిసెంబర్ 22 వరకు గడువు
- దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ తుది దశ

అమరావతి

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరోసారి పొడిగించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మరో ఐదు రాష్ట్రాల్లో సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. నవంబరు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. నవంబరు 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈ మేరకు సవరించిన షెడ్యూల్?పై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో సర్ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. సర్ వివరాలు 2లో..

49.6 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

- 2.6 శాతానికి తీవ్ర పేదరికం.. ఉపాధితో తగ్గిన పేదరికం
- సంక్షేమ పథకాలతో ఊరట.. 2028 నాటికి మరింత తగ్గుదల
- గ్రామీణ ప్రాంతాల్లో పురోగతి.. వీడని ఆదాయ అసమానతలు

మత్స్యకారుల సమస్యలపై చర్చ

- పడవలకు బీమా కల్పించే యోచన
- నష్టంపై పవన్ కల్యాణ్ సమీక్ష
- ఉప్పాడ రక్షణ గోడ పనులు వేగవంతం
- కాకినాడలో విద్యుత్ అంతరాయం
- ఉప్పాడలో భారీగా తీర కోత
- బీచ్ రోడ్డు ధ్వంసం.. రాకపోకలు బంద్
- 54,435 హెక్టార్లలో పంట నష్టం
- 21 మండలాల్లో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

అమరావతి

అర్నబ్ తుపాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జరిగిన నష్టం, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. అమరావతి నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్ పాల్గొన్నారు. జిల్లాలో తుపాను వల్ల జరిగిన నష్టం, చేపట్టిన సహాయక చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. "తీరప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి. వేట పడవలకు బీమా కల్పించే అంశంపై ప్రతిపాదనలు వివరాలు 2లో..

జనవరి 25 నుంచి జనగణన

- ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మినహాయింపు
- మార్చి 1 అర్ధరాత్రి కీలక గడువు
- జనవరి 10 నుంచే స్వీయ నమోదు
- రెండు దశల్లో జనాభా లెక్కింపు
- జనగణనకు రూ.11,718 కోట్ల కేటాయింపు
- కరోనా కారణంగా ఐదేళ్ల ఆలస్యం
- చివరిసారిగా 2011లో జనాభా లెక్కింపు



ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

- చివరి శ్వాస వరకు ప్రజాసేవ.. దేశం కష్టాల్లో ఉంటే సంబరాలా?
- ఎరువులు, గ్యాస్‌పై దుష్ప్రచారం.. రైతులపై ధరల భారం పడనివ్వం
- రైతు సంక్షేమమే లక్ష్యం.. పీఎం-కిసాన్‌కు రూ.4.5 లక్షల కోట్లు
- బనాస్కాంత రైతులపై ప్రశంసలు.. పశుసంవర్ధక రంగానికి ప్రోత్సాహం

తుపాను బాధితుల కష్టం తెలుసు..
ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

యుద్ధప్రాతిపదికన చేపట్టి, వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు చేపట్టిన పర్యటనలో భాగంగా, రెండో రోజైన శుక్రవారం ఆయన పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.

పంటల బీమాతోనే రైతుకు ధీమా

నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన వరి పంట పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టంపై ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. "ప్రకృతి వైపరీత్యాలు మన చేతుల్లో లేవు. కానీ, నష్టం జరిగినప్పుడు బీమా ఉంటే రైతుకు ఆర్థికంగా భరోసా ఉంటుంది. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీకి అదనంగా బీమా పరిహారం రైతుకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. పంట కాలువల్లో పూడిక కారణంగా నీటి ప్రవాహం సరిగా లేక పంటలు ముంపునకు గురవుతున్నాయని రైతులు సీఎం దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. గోదావరి డెల్టా కాలువల ఆధునీకరణకు రూ.3 వేల కోట్లు కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రైతులు ప్రకృతి సేద్యం వైపు దృష్టి సారిస్తే, పంటలకు మంచి డిమాండ్ వస్తుందని, ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు.

నేలకొరిగిన 15 వేల విద్యుత్ స్తంభాలు

తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, ఇది విద్యుత్ సరఫరాకు పెను సవాలుగా మారిందని సీఎం తెలిపారు. "రేపు సాయంత్రానికల్లా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తాం. తొలుత గృహ అవసరాలకు, ఆ తర్వాత వ్యవసాయానికి విద్యుత్ అందిస్తాం" అని ప్రకటించారు. అవసరమైతే తెలంగాణ నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పించి పనులు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. పునరుద్ధరణ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, కార్మికులతో కలిసి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టేందుకు సహకరించి వారిలో స్ఫూర్తి నింపారు. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిని, కార్మికులను ముఖ్యమంత్రి అభినందించారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు కూలిపోయాయని, వాటిని తొలగించి రవాణా వ్యవస్థను

పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కమ్యూనికేషన్ వ్యవస్థకు అంతరాయం ఏర్పడిందని, వాటిని కూడా త్వరగా పునరుద్ధరిస్తామని తెలిపారు.

షెల్టర్లలో బాధితులకు భరోసా.. మత్స్యకారులకు హామీ

అనంతరం మొగల్తూరు మండలం మాత్రేవు గ్రామంలోని తుపాను పునరావాస కేంద్రాన్ని (షెల్టర్) ముఖ్యమంత్రి సందర్శించారు. గత నాలుగు రోజులుగా అక్కడే ఆశ్రయం పొందుతున్న మహిళలు, వృద్ధులు, చిన్నారులతో మాట్లాడారు. తుపాను తీరం దాటే సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపామని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని బాధితులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, "ప్రభుత్వం ముందుగానే హెచ్చరికలు జారీ చేసి, ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. మీ ప్రాణాలకు మాది భరోసా" అని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వశిష్ట గోదావరి ముఖద్వారం వద్ద పూడిక సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల వేటకు వెళ్లడం కష్టంగా మారిందని మత్స్యకారులు సీఎం దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆయన, సముద్ర ముఖద్వారం వద్ద పూడికను తొలగించి, మత్స్యకారులు సులభంగా వేట సాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

రూ.4,600 కోట్ల నష్టం.. కేంద్ర బృందం పర్యటన

షెల్టర్ సందర్శన అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. 'అర్నబ్' తుపాను ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించానని, ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలనిచ్చాయని అన్నారు.

"రాత్రంతా సమీక్షలు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేశాం. గతంతో పోలిస్తే ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగాం. అయినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఏడుగురు మరణించడం బాధాకరం" అని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామని తెలిపారు. తుపాను వల్ల ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రానికి రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లిందని, ఈ మేరకు కేంద్రానికి నివేదిక పంపామని చెప్పారు. పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేసి మరో నివేదిక అందిస్తామని, నష్ట తీవ్రతను పరిశీలించేందుకు కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటిస్తోందని వెల్లడించారు.

బాధితులకు నిత్యావసరాలు, రైతులకు నిధులు

తుపాను కష్టకాలంలోనూ రైతులకు అండగా నిలుస్తూ, పీఎం కిసాన్--అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేశామని సీఎం ప్రకటించారు. తుపాను బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు కందిపప్పు, వంటనూనె, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సహాయక శిబిరాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ అందేలా చర్యలు తీసుకున్నామని, తుపాను వల్ల నష్టపోయిన చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం బాధితులకు ఆయన స్వయంగా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

ఏలూరు మేయర్ పీఠం కోసం హోరాహోరీ

ఏలూరు : ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల్లో అమలులోకి వచ్చిన ప్రత్యక్ష ఎన్నికల విధానంతో ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠం కోసం హోరాహోరీ సమరం నడుస్తోంది. కూటమి పొత్తు ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన ఈ మేయర్ స్థానానికి ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలవగా.. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గంటా మోహన్ రావు ప్రత్యర్థిగా తలపడుతున్నారు. కూటమి అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికి స్థానిక రాజకీయాల్లో దశాబ్దాల క్షేత్రస్థాయి అనుభవం అతిపెద్ద బలం. గతంలో సుదీర్ఘకాలం టీడీపీలో ఉండి, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఆయనకుంది. 2019 నుంచి ఏలూరు జనసేన ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ పార్టీ కేడర్‌ను నిర్మించడంతో పాటు, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్‌గా కార్మిక, ప్రజా సంఘాలతో ఆయనకు బలమైన అనుబంధం ఉంది. దీనికితోడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చరిష్మా, టీడీపీ-జనసేన సంప్రదాయ కాపు, బీసీ, బలిజ ఓటు బ్యాంకు ఒక్కతాటిపైకి రావడం ఆయనకు కొండంత అడ్వాంటేజ్. అయితే, ఏలూరు మేయర్ సీటు తమకే కావాలంటూ ప్రారంభంలో స్థానిక టీడీపీ కేడర్, ఆశావహులు వ్యక్తం చేసిన తీవ్ర అసంతృప్తి, ఎమ్మెల్యే బడేటి చంటి వర్గంతో సమన్వయం సాధించడంలో తొలుత ఎదురైన అంతర్గత అసంతృప్తి అప్పలనాయుడికి కొంత ప్రతిబంధకంగా మారాయి. మరోవైపు వైసీపీ అభ్యర్థి గంటా మోహన్ రావు కూడా నగరంలో బలమైన ఆర్థిక, సామాజిక వనరులున్న నాయకుడిగా బరిలోకి దిగారు. నగరంలోని బీసీ వర్గాలతో పాటు, సంప్రదాయంగా వైసీపీ వెన్నంటి నిలిచే మైనార్టీ, ఎస్సీ , కొన్ని కార్మిక వాడల ఓటు బ్యాంకుపై ఆయన ప్రధానంగా ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమలైన సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుస్తూ, ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రచారం చేస్తూ కేడర్‌ను మోహరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, గత మున్సిపల్ పాలకవర్గంపై ఏలూరు ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, గతంలో నగరంలో తాగునీటి కాలుష్యంతో పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురైన చేదు జ్ఞాపకాలు ఇప్పటికీ నగరవాసుల మదిలో ఉండటం వైసీపీకి అతిపెద్ద మైనస్. అదీగాక, ఓటమి భయంతో నగరానికి చెందిన మాజీ మంత్రులు, కీలక వైసీపీ నేతలు ప్రచారానికి మొహం చాటేయడం, ఆయనకు పూర్తిస్థాయి అంగబలం కరువవ్వడం ప్రధాన బలహీనతగా మారింది. ఈ ఎన్నికల్లో డివిజన్ల స్థాయిలో కార్పొరేటర్ అభ్యర్థుల బలం మేయర్ పోరును ప్రత్యక్షంగా శాసిస్తోంది. నగరంలోని 62 డివిజన్లలో దాదాపు అన్ని చోట్లా కూటమి శ్రేణులు ముందస్తుగా సమన్వయ

కమిటీలు వేసుకుని, బూత్ లెవల్ ప్రచారంలో స్పష్టమైన పైచేయి సాధించాయి. గతంలో తమ మధ్య ఉన్న అసంతృప్తులను పక్కనబెట్టి.. టీడీపీ ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జనసేన నేతలు ఏకతాటిపైకి వచ్చి అప్పలనాయుడి తరపున ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు, వైసీపీకి చాలా డివిజన్లలో సమర్థులైన కార్పొరేటర్ అభ్యర్థులే దొరక్కపోవడం, బరిలో ఉన్నవారు సైతం సొంత ఖర్చులతో రిస్క్ తీసుకోలేక చతికిలపడటం మేయర్ అభ్యర్థి గంటా మోహన్ రావుకు క్షేత్రస్థాయిలో గొడ్డలిపెట్టుగా మారింది. సామాజిక సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. ఏలూరు నగరంలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న బీసీ, కాపు, వైశ్య, ఉద్యోగ వర్గాలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి ఎజెండా, పెన్షన్ల పెంపు, దీపం-2' వంటి సంక్షేమ పథకాల వైపే స్పష్టంగా మొగ్గుచూపుతున్నాయి. అప్పలనాయుడికున్న క్లీన్ ఇమేజ్, స్థానిక నాయకత్వ పట్టు ఆయనకు సాధారణ తటస్థ ఓటర్లలోనూ ఆదరణ తెచ్చిపెడుతోంది. వైసీపీ కేవలం తమ పాత సంప్రదాయ ఓట్లను మాత్రమే నిలుపుకోగలుగుతుండగా, కొత్తగా ఓటర్లను ఆకర్షించే అంశాలేవీ ఆ పార్టీ వద్ద లేకపోవడం ప్రచారంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మేయర్ ప్రత్యక్ష పోరులో కూటమి-జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికే దాదాపు 65 నుంచి 70 శాతం మేర స్పష్టమైన విజయావకాశాలు కనిపిస్తున్నాయి. టికెట్ కేటాయింపు సమయంలో తలెత్తిన విభేదాలను అధిగమించి కూటమి శ్రేణులు ఏకతాటిపైకి రావడం ఆయనకు అతిపెద్ద రక్షాకవచంగా మారింది. దీంతో గంటా మోహన్ రావు గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుని, అక్కడ జనసేన జెండా ఎగరడం దాదాపు లాంఛనమేనని అనుకోవచ్చు.

నవంబర్ 20 వరకు గడువు పొడిగింపు

-మొదటిపేజీ తరువాయి

ప్రక్రియకు జూలై ఒకటి అర్హత తేదీగా పరిగణిస్తూ, డ్రాఫ్టు ఓటర్ల జాబితా జూలై 31న ప్రకటించామన్నారు. అక్టోబర్ 22 వరకు క్లెయిమ్?లు, అభ్యంతరాలను స్వీకరించి 30న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని తొలుత నిర్ణయించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వులతో నవంబర్ 20 వరకు క్లెయిమ్‌లను, అభ్యంతరాలు తీసుకోనున్నట్టు వివరించారు. నవంబర్ 30న సర్ పూర్తయ్యాక ఓటర్ల జాబితాలను వెల్లడిస్తామని వివేక్ యాదవ్ తెలిపారు.

6 రాష్ట్రాల్లో సవరణ

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో పారదర్శకత పెంచడం, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హులు, డూప్లికేట్ ఓట్లను గుర్తించడం లక్ష్యంగా ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ చేపట్టింది. ఇప్పటికే బిహార్, బంగాల్, తమిళనాడు, కేరళం, ఉత్తర్?ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ముగిసింది ప్రస్తుతం మూడో దశలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దిల్లీ, హరియాణా, మహారాష్ట్ర, నాగాలాండ్‌లలో ఈ ఏడాది మే 14న సర్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ దశ పూర్తయితే జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, లద్ధాఖ్ మినహా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ పూర్తైనట్లు అవుతుంది.

ఆయా రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల అభ్యర్థనల మేరకు గడువు పొడిగించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హరియాణా, మహారాష్ట్ర, నాగాలాండ్‌లలో నవంబరు 30న తుది జాబితా ప్రచురించనున్నారు. ఈ మేరకు సవరించిన షెడ్యూల్?పై కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే దిల్లీలో మాత్రం డిసెంబరు 12 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించారు. ఓటర్ల తుది జాబితాను డిసెంబరు 22న విడుదల చేయనున్నారు. ఈ దశ పూర్తయితే జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, లద్ధాఖ్ మినహా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తవుతుంది.

మత్స్యకారుల సమస్యలపై చర్చ

-మొదటిపేజీ తరువాయి

సిద్ధం చేయాలి. దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన ఉంటుంది. ఉప్పాడ తీరప్రాంత రక్షణ గోడ పనులు వేగవంతం చేయాలి. మత్స్యకారుల సమస్యలపై స్వయంగా అధ్యయనం చేస్తా." కాకినాడను అతలాకుతలం చేసిన అర్నబ్ : అర్నబ్ తుపాను కాకినాడ నగరాన్ని అతలాకుతలం చేసింది. తుపాను ప్రభావంతో వీచిన భారీ ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు నేలకొరిగి విద్యుత్ తీగలపై పడటంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తుపాను ప్రభావం తగ్గి మూడు రోజులు గడుస్తున్నా నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఇంకా పూర్తిస్థాయిలో పునరుద్ధరణ కాలేదు. మూడు రోజులుగా కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో అలల తాకిడికి తీరం కోతకు గురైంది. ఇటీవల ఎత్తుగా నిర్మించిన రాళ్లగట్టును సైతం అలలు దాటుకుని విరుచుకుపడ్డాయి. ఉప్పాడ సమీపంలోని కొత్తపట్నం, కొత్తపేట, పల్లిలపేట, సుబ్బంపేట, రంగంపేటతో పాటు ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు చాలా ప్రదేశాల్లో పూర్తిగా దెబ్బతింది. రాకపోకలు స్తంభించిపోయాయి.

54,435 హెక్టార్లలో పంటలు నష్టం

మరోవైపు అర్నబ్ తుపాన్ రైతన్నల ఆశలను గల్లంతు చేసింది. కాకినాడ జిల్లాలో కురిసిన వర్షం, బలమైన ఈదురుగాలుల కారణంగా జిల్లాలో 54,435 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ పంటలకు సంబంధించి 4,183 హెక్టార్లలో వరి, 720 హెక్టార్లలో మినుము, అయిదు హెక్టార్లలో పత్తి, రెండు హెక్టార్లలో పెసర పంటకు నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. 21 మండలాల పరిధిలోని వ్యవసాయ పంట నష్టాల అంచనాపై గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. కొన్నిచోట్ల పంట పూర్తిగా నీటమునగగా, మరికొన్ని ఈదురుగాలుల వల్ల పడిపోయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

1న పుర పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా

-మొదటిపేజీ తరువాయి

ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల సంఘం హెచ్చరించింది. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చింది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరింది.

12,244 కేంద్రాల్లో 1న పోలింగ్

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. 12,244 కేంద్రాల్లో 1న ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభవుతుంది. 1.03 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్‌కు అవసరమైన సామగ్రిని కార్పొరేషన్లు, మున్సిపల్ కార్యాలయాలకు అధికారులు పంపించారు. వీటిని ఈనెల 31న పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో తరలించనున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో నామినేషన్? వేసిన అభ్యర్థులు ప్రచారాలు ముమ్మరంగా చేస్తున్నారు. చాలా చోట్ల కూటమి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. ఈ ప్రక్రియలో వైఎస్సార్సీపీ చతికిలబడిందని రాజకీయ నిపుణులు వెల్లడిస్తున్నారు.

మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట

రాజమండ్రి : వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం వల్ల నిత్యావసర సరుకుల ధరలు నింగినంటుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయంగా, దేశీయంగా పెరిగిన ద్రవ్యోల్బణ భారాన్ని సామాన్యులపై పడకుండా నిరోధించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారు. రాబోయే దీపావళి పండుగ నుంచే రాష్ట్రంలోని పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా రేషన్ షాపుల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్ ధరల కంటే సగానికి పైగా తక్కువ రేటుకే అందుబాటులోకి తేవాలని పౌరసరఫరాల శాఖను ఆదేశించారు.ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25 కే పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్ నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహిణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి। చిత్తూరు। వై.ఎస్.ఆర్. కడప

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- ఎస్ ఆర్ కె హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 30:

శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కొత్తపేట గర్ల్స్ హైస్కూల్ సమీపంలో స్వర్గీయ కొండుగారి శ్రీరామమూర్తి కుమార్తె డాక్టర్ మృదుల, డాక్టర్ ఎం.వి.ఎస్. రాజు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ కె హెల్త్ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

అనంతరం ఆసుపత్రిలోని ఆధునిక వైద్య పరికరాలు, సదుపాయాలను పరిశీలించి వైద్యులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వర్గీయ శ్రీరామమూర్తి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన కుటుంబ సభ్యులు వైద్య రంగం ద్వారా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. శ్రీకాళహస్తి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఈ హెల్త్ సెంటర్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ మృదుల, డాక్టర్ ఎం.వి.ఎస్. రాజు దంపతులతో పాటు ఆసుపత్రి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

బెదిరింపులపై ఎన్నికల కమీషన్ జోక్యం చేసుకోవాలి : పెద్దిరెడ్డి

-ఏజెంట్లకు బెదిరింపులు తగదు

-అడ్డ మార్గాల్లో గెలవాలని ప్రయత్నాలు

-కార్యకర్తలు సైనికులై పోరాడాలి

పెన్ పవర్ రొంపిచర్ల మండలం అక్టోబర్ 30

స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి నాయకుల బెదిరింపులపై రాష్ట్ర ఎన్నికల కమీషన్ జోక్యం చేసుకోవాలని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. అయన శుక్రవారం రొంపిచెర్ల గ్రామ పంచాయతీలో వైఎస్సార్సీపీ అభ్యర్థి కోటా సుష్మ కోసం సూడిగాలిలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడ్డ మార్గంలో ఎన్నికలల్లో గెలవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పోలింగ్ బూతులల్లో కూర్చునే ఏజెంట్లను బెదిరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో గెలవలేమని రిగ్గింగ్ చేసి గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. టీడీపీ దౌర్జన్యాలను వైఎస్సార్సీపీ కార్యకర్తలు ధైర్యం ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో వైఎస్సార్సీపీ కార్యకర్తలు సైనికులై పోరాటం చేయాలన్నారు. కార్యకర్తలకు తాము అండగా ఉంటామని భరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, రెడ్డిశ్వర్ రెడ్డి, దేవులపల్లె హరినాధ రెడ్డి, చెంచురెడ్డి, సలీంబాషా, మహబుబ్బాషా, అల్లాబక్ష్, సూర్య నారాయణ రెడ్డి, విజయశేఖర్, శ్రీనాధనాయుడు, ఉమాపతి రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, రామకృష్ణనాయుడు, కమలాకర్ రెడ్డి, హరికృష్ణా రెడ్డి, రామ నారాయణ రెడ్డి, నీరజాక్షుల నాయుడు, రవీంద్ర, మాంజూర్, బావాజీ, ఓబులేసు, కిషోర్, మస్తాన్ తదితరులు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జనసేన శ్రేణులు పనిచేయాలి

- పార్టీ నాయకులు, వీర మహిళలు,జనసైనికులకు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ పిలుపు

శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 30:

స్థానిక సంస్థల ఎన్నికల్లో శ్రీకాళహస్తినియోజకవర్గ పరిధిలో కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయానికి జనసేన నాయకులు, వీరమహిళలు,జనసైనికులుసమష్టిగా కృషిచేయాలని. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టేసాయిప్రసాద్ పిలుపునిచ్చారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు అందించి, వారి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తన ప్రత్యేకతను చాటడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.

కూటమి ప్రభుత్వ పాలన, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తోందని తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు నిరంతరం కృషి చేయాలని కొట్టే సాయి ప్రసాద్ పిలుపునిచ్చారు.

నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలతో సత్కారం

శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 30:

ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి, మాజీ శాసనసభ స్పీకర్, బీజేపీ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం 11.30 గంటలకు తన సొంత నియోజకవర్గమైన పీలేరు పరిధిలోని నగిరిపల్లికి విచ్చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు మాసారపు సుబ్బయ్య మర్యాదపూర్వకంగా ఆయనను కలుసుకుని, శ్రీకాళహస్తీశ్వర స్వామివారి పవిత్ర ప్రసాదాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

తిరుపతిలో బొజ్జల సుధీర్ రెడ్డి సుడిగాలి ప్రచారం.. కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

- మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్‌కు మద్దతుగా భారీ ర్యాలీ.. ఇంటింటి ప్రచారం

తిరుపతి,పెన్ పవర్,అక్టోబర్ 30:

తిరుపతి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ విజయాన్ని కాంక్షిస్తూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తిరుపతిలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. సహచర ఎమ్మెల్యేలు, జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీకి పార్టీ శ్రేణులు, వేలాది మంది అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో తిరుపతి పురవీధులు పసుపుమయంగా మారాయి.

అనంతరం పలు డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్‌తో పాటు కూటమి కార్పొరేటర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ తమ మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన ఆధ్యాత్మిక నగరం తిరుపతిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, మౌలిక వసతులు కల్పిస్తూ మోడల్

సిటీగా తీర్చిదిద్దే సామర్థ్యం కూటమికే ఉందన్నారు. నగర ఆధ్యాత్మిక వైభవాన్ని కాపాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేసేందుకు కూటమి అభ్యర్థులకు అవకాశం కల్పించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే అభ్యర్థులను గెలిపించండి

ఏర్పేడు, పెన్ పవర్, అక్టోబర్ 30:

ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంపోరాడేకమ్యూనిస్టు అభ్యర్థులకుమద్దతు ఇవ్వాలని పాత వీరాపురం ఎంపీటీసీ అభ్యర్థి చల్లా సరళ ఓటర్లను కోరారు.

శుక్రవారం ఇసుకతాగేలి, గోపాలపురం, బీసీ కాలనీల్లో సీపీఎం నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ, చల్లా సరళకు మద్దతు తెలిపితే స్థానిక మౌలిక వసతుల సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా హక్కుల కోసం పోరాడే అవకాశం కల్పించినట్లవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రంగయ్య, వెంకటేశ్వరరావు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడులో వైఎస్సార్‌సీపీ ప్రచార జోరు..

- ఉన్నం వాసుదేవ నాయుడుకు మద్దతుగా పవిత్ర రెడ్డి ఇంటింటా ప్రచారం

- భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్,అక్టోబర్ 30:

తొట్టంబేడు మండలంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. జడ్పీటీసీ అభ్యర్థి ఉన్నం వాసుదేవ నాయుడు విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా పవిత్ర రెడ్డి గుర్రప్పనాయుడు కండ్రిగ, ఇలగనూరు గ్రామాల్లో ఇంటింటా పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు.

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉన్నం వాసుదేవ నాయుడుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పాలకుల తీరుపై తమ అసంతృప్తిని ఓటు ద్వారా తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆదరణ, పార్టీ శ్రేణుల కృషితో ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఇంటింటా సాగిన ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పార్టీ శ్రేణులు వెల్లడించాయి.

ప్రచార గడువు ముగిసిన వెంటనే స్థానికేతర రాజకీయ నాయకులు, ప్రచారకులు పట్టణాలను విడిచి వెళ్లాలి

- హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లలో విస్తృత తనిఖీలు చేపట్టాలి

- ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి

నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 30

నంద్యాల జిల్లాలో నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల ప్రచార గడువు నేడు (అక్టోబర్ 30) సాయంత్రం 5 గంటలకు ముగిసిన నేపథ్యంలో స్థానికేతర రాజకీయ నాయకులు, ప్రచారకులు పట్టణాలను విడిచి వెళ్లాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం, 1965లోని సెక్షన్ 343–సి ప్రకారం పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని స్పష్టం చేశారు.

ప్రచార గడువు ముగిసిన వెంటనే సంబంధిత మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో ఓటర్లు కాని బయటి రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రచారకులు, మద్దతుదారులు తప్పనిసరిగా ఆ ప్రాంతాలను విడిచి వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. బయటి ప్రచారకుల ఉనికిని గుర్తించేందుకు హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, కళ్యాణ మండపాలు, ఇతర వసతి కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించాలని, కీలక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలనుతప్పనిసరిగా పాటించాలని, ప్రచార గడువు ముగిసిన వెంటనే స్థానికేతర ప్రచారకులు, మద్దతుదారులు సంబంధిత పట్టణ స్థానిక సంస్థల పరిధిని విడిచి వెళ్లేలా చూడాలని కలెక్టర్ సూచించారు. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే ఎన్నికల చట్టాలు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

రేణిగుంటలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార జోరు..

- జడ్పీటీసీ అభ్యర్థి గంగారి సుజాతతో పాటు ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించండి

రేణిగుంట,పెన్ పవర్,అక్టోబర్ 30:

రేణిగుంట మండలంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. జడ్పీటీసీ అభ్యర్థి గంగారి సుజాతతో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు నాగరాజు, హేమలత, దిలీప్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎంపీ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కృష్ణాపురం, ఎస్‌వీ పురం, ఆర్. మల్లవరం, మామండూరు, చైతన్యపురం, సీఆర్ నగర్, గుండ్రాల కాలువ, గొల్లపల్లి, చెంగారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజల పక్షాన నిరంతరం నిలబడే నాయకుడు రమేష్ సతీమణి గంగారి సుజాతను జడ్పీటీసీగా గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధగుంట సుధాకర్ రెడ్డి, తిరుమలరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, రమేష్, శ్రీధర్ రెడ్డి, సంధ్య, ముద్దు రాయలు, రవి, బంగారమ్మ, మహదేవరెడ్డి, బాబ్జిరెడ్డి, శేషారెడ్డి, వెంకట్ రెడ్డి, గణేష్, లోకనాథ్ రెడ్డి, ధనంజయ, మునిరెడ్డి, మంజుల, సుబ్రహ్మణ్యం యాదవ్, గిరిరెడ్డి, హాజీ భాషా, కడప సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కోట చంద్రశేఖర్ కృషి

- కూటమి అభ్యర్థుల విజయానికి విస్తృత ప్రచారం.. సంక్షేమ పథకాలపై అవగాహన

శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 30:

నాయి బ్రాహ్మణుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతే లక్ష్యంగా నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ విశేషంగా కృషి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాయి బ్రాహ్మణ కుటుంబాలకు వివరిస్తూ, వారి హక్కులు, అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తొట్టంబేడు మండలంలో కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కూడగడుతున్నారు. జడ్పీటీసీ అభ్యర్థి రావెళ్ల మునిరాజా నాయుడు, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయి బ్రాహ్మణులకు పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని కోరారు. నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం పనిచేస్తానని కోట చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్,

- కార్పొరేటర్ అభ్యర్థి నూనె రిషికేష్ యాదవ్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించండి

- రాజ్య సభ సభ్యులు శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్.

నెల్లూరు (పెన్ పవర్ ప్రతినిధి)

నెల్లూరు నగరం లోని 30 డివిజన్ కూటమి ప్రభుత్వం బలపరిచిన మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్, జనసేన పార్టీ యువ నేత నూనె రిషికేష్ యాదవ్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున ఆధ్వర్యంలో నిరోహించిన మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ గారిని, జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ నూనె రిషికేష్ యాదవ్ గారికి మద్దతుగా, బైక్ ర్యాలీ అటహాసంగా సాగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గా శ్రీ బీద. మస్తాన్ రావు యాదవ్ హాజరు అయి నెల్లూరు మేయర్ అభ్యర్థి, రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నూనె రిషికేష్ యాదవ్ ను

అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు . అలాగే నవంబరు 1 న జరిగే ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థుల అందరినీ గెలిపించాలని కోరడం జరిగింది.

పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలి..

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

– విద్యార్థులకు అవగాహన కల్పించిన హెల్త్ సూపర్వైజర్ కామరాజు

రేణిగుంట, పెన్ పవర్, అక్టోబర్ 30:
విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెల్త్ సూపర్వైజర్ కామరాజు సూచించారు. రేణిగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు గాజులమండ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పొగాకు ఉత్పత్తుల వినియోగం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పొగాకు, బీడీ, సిగరెట్, గుట్కా, జర్దా, ఖైనీ, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వీటి కారణంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

అదేవిధంగా చదువుల ఒత్తిడి, పరీక్షల భయం, కుటుంబ సమస్యలతో విద్యార్థులు మానసిక ఆందోళనకు గురికాకుండా ఉండాలని సూచించారు.

తమ సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలని, యోగా, ధ్యానం, వ్యాయామం, క్రీడలు, మంచి ఆహారపు అలవాట్లతో మానసిక ప్రశాంతత పొందవచ్చని తెలిపారు.

విద్యార్థులు మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని ఆరోగ్యకరమైనజీవనశైలిని అలవర్చుకోవాలని, పొగాకు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్త చాముండేశ్వరి పాల్గొన్నారు.

33వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేసిన మున్సిపల్ కమిషనర్

శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 30:
శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 33వ వార్డు ప్రాజెక్ట్ వీధిలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేశారు.
పింఛనుదారులకు భరోసా.. సంక్షేమానికి ప్రాధాన్యతఅర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజైన నవంబర్ 1న వేతనంతో కూడిన సెలవు

- దుకాణాలు, సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు సెలవు తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి

నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 30
నంద్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న ప్రాంతాల్లోని అన్ని దుకాణాలు, సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు నవంబర్ 1వ తేదీన పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు దినంగా

ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ దుకాణాలు మరియు సంస్థల చట్టం, 1988 ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలోని దుకాణాలు, సంస్థల యజమానులు తమ ఉద్యోగులు, కార్మికులకు వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి, కార్మికుడు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవాలని, ఈ ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రొంపిచెర్లలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన

- పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

-ఓట్లు వేయకపోతే పెన్షన్ తొలగిస్తామని బెదిరింపులు

పెన్ పవర్ రొంపిచర్ల మండలం అక్టోబర్ 30
–ఎలక్షన్ కమీషన్కు ఫిర్యాదు చేసిన వైఎస్సార్సీపీ రొంపిచెర్ల: చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల కోడ్ను ఉల్లంఘించారు. శుక్రవారం అధికారులు పంపిణీ చేయాల్సిన పెన్షన్లను ప్రతి గ్రామంలోను తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. మండలంలోని గానుగచింత, మోటుమల్లెల, రొంపిచెర్ల, బొమ్మయ్యగారిపల్లె, పెద్దమల్లెల, బోడిపాటివారిపల్లె, పెద్దగొట్టిగల్లు గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ అధికార పార్టీ కన్ను సన్నల్లో జరిగింది. స్థానిక సంస్థ కోడ్ అమల్లో ఉన్నప్పటికి నిబంధనలను బేఖాతారు చేస్తూ కూటమి నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తుంచారు. 5వ తేది జరగబోవు జెడ్పీటీసీ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థికే ఓటు వేయాలని లేక పోతే పెన్షన్ తొలగిస్తామని బెదిరించారు.ఈ విషయం రొంపిచెర్ల గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారం. చేస్తున్న వైఎస్సార్సీపీ అభ్యర్థి కోటా సుష్మ కి పలువురు ఫిర్యాదు. చేశారు. దీంతో ఆమె రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. సాధారణంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు అధికారులు మాత్రమే పెన్షన్లు పంపినీ చేయాలని అయితే ఇక్కడ అధికారులు చేతులు పైకి ఎత్తివేసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులకు అప్పగించడంపై ప్రజలు మండి పడుతున్నారు.. దీనిపై ఎన్నికల కమీషన్ జోక్యం చేసుకుని అధికారుల మీద టీడీపీనాయకుల మీద కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి కోటా సుష్మ కోరారు.

ఎస్ఆర్కే హెల్త్ సెంటర్ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు

శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 30:
శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్తపేటలో (గర్ల్స్ హైస్కూల్ సమీపంలో) స్వర్గీయ కొండుగారి శ్రీరామమూర్తి కుమార్తె డాక్టర్ మృదుల, డాక్టర్ ఎం.వి.ఎస్. రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్కే (ఎస్ ఆర్ కె) హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి హెల్త్ సెంటర్ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
స్వర్గీయ కొండుగారి శ్రీరామమూర్తి నిరంతరం ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన సేవా స్ఫూర్తితో కుమార్తెలు వైద్య రంగంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయడం అభినందనీయమన్నారు. నూతన హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు పటాన్ ఫరీద్, బుల్లెట్ జయశ్యం రాయల్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం:

భారీ ర్యాలీలో ఎంపీ బీద మస్తాన్ రావు యాదవ్ పిలుపు

- 69వ డివిజన్లో హోరెత్తిన ప్రచారం

.. షేక్ షహీనా, రూప్ కుమార్ యాదవ్లకు మద్దతుగా వెల్లువెత్తిన జనసంద్రం

- నెల్లూరు కార్పొరేషన్పై పసుపు జెండా ఎగురవేస్తాం: ఎంపీ బీద మస్తాన్ రావు ధీమా

నెల్లూరు అక్టోబర్ 30 (పెన్ పవర్ ప్రతినిధి):
నెల్లూరు నగర సమగ్ర అభివృద్ధి కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ స్పష్టం చేశారు.నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 69వ డివిజన్ పరిధిలో తెలుగుదేశం పార్టీ తరపున కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో ఉన్న శ్రీమతి షేక్ షహీనా, అలాగే మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ లకు మద్దతుగా ఈరోజు మధ్యాహ్నం భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ బీద మస్తాన్ రావు యాదవ్ పాల్గొని ప్రచారాన్ని ముందుండి నడిపించారు.

అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు:
69వ డివిజన్లోని ప్రధాన వీధులు, వార్డుల గుండా సాగిన ఈ ప్రచార ర్యాలీకి పార్టీ శ్రేణులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు భారీ ఎత్తునతరలివచ్చారు. దారిపొడవునా మహిళలు అభ్యర్థులకుమంగళ హారతులు పట్టి, పూలవర్షం కురిపించి విజయీభవ అంటూదీవించారు.కార్యకర్తల కేరింతలు, నినాదాలతో డివిజన్ పరిసరాలు పసుపుమయంగామారాయి.సమర్థవంతమైన నాయకత్వాన్నిఆశీర్వదించండి:
ఈ సందర్భంగా ఎంపీ శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ......
69వ డివిజన్ అభ్యర్థిని శ్రీమతి షేక్ షహీనా విద్యావంతురాలని, స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండే సేవా దృక్పథం కలిగిన మహిళ అని కొనియాడారు. మహిళా సాధికారతకు, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందన్నారు. అలాగే నెల్లూరు నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే సత్తా ఉన్న సమర్థుడైన నాయకుడు మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి వీరిద్దరినీ రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయం:
డివిజన్ పరిధిలోని తాగునీటి ఎద్దడి, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, అంతర్గత సీసీ రోడ్లు, వీధిదీపాల నిర్వహణ వంటి ప్రాథమిక సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో శాశ్వతంగా పరిష్కరిస్తామని అభ్యర్థులు షేక్ షహీనా, రూప్ కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. నగరంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా చూస్తామని స్పష్టం చేశారు.
ఉత్సాహంగా పాల్గొన్న కేడర్:
ఈ ర్యాలీలో టీడీపీ సీనియర్ నాయకులు, డివిజన్ ముఖ్య నేతలు, వార్డు ఇన్చార్జులు, మైనారిటీ విభాగం ప్రతినిధులు, తెలుగు మహిళా విభాగం సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

- ఆత్మకూరు రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడిని ఖండించిన పలు పాత్రికేయ సంఘాలు

- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని విజ్ఞప్తి

- జిల్లా పరిపాలనాధికారికి వినతిపత్రం సమర్పణ

నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 30
నిమగ్నమయ్యే విలేకరులపై దాడులకు పాల్పడటం సరికాదని జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు సాక్షి రూరల్ రిపోర్టర్ సుబ్బారెడ్డిపై ఈ ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ నంద్యాల కలెక్టరేట్ ఎదుట అఖిలపక్ష జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దాడికి కారణమైన వారిని గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్లో అందుబాటులో ఉన్న జిల్లా పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. మౌలాలి, జిల్లా

ప్రధాన కార్యదర్శి గిరి బాబు సాగర్, ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు పిట్టం నాగవర్ధన్ రెడ్డి, ఏపీజేపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివరామయ్య ఆచారిలు మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేసే క్రమంలో పాత్రికేయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ప్రచురితమైన వార్తలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలి తప్ప, ఇలాంటి ఘటనలకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి

సంఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణ నిమిత్తం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి ఎం. మస్తాన్, జిల్లా ప్రచార కార్యదర్శి సి.హెచ్. రామారావు, ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రబాబు, ఏపీబీజేఏ జిల్లా ప్రచార కార్యదర్శి శివరాం, ఏపీజేపీఎస్ రాష్ట్ర కార్యదర్శి విజయ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యాగంటి, స్టేట్ కమిటీ సభ్యులు రంగన్న గౌడ్, పాత్రికేయులు దస్తగిరి, చంద్ర, వరప్రసాద్, ద్వారక, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

జోరుగా జడ్పిటిసి ఎన్నికల ప్రచారం...

పెళ్లకూరు, పెన్ పవర్, అక్టోబర్ 30
పెళ్లకూరు మండలంలో తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా బి ఫాం పొందిన చైతన్య కృష్ణారెడ్డి సతీమణి శర్మిష ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం దిరసమాల, కప్పగుంట కండ్రిగ, పాలచూరు, జంగాలపల్లి,సాయంకాలం నాలుగుగంటలకుఅర్థమాల,ఆర్లపాడు,పునబాకు గ్రామాల నందు మండల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేయడం జరిగినది, ప్రతి గ్రామంలో శాలువాలు కప్పి పూలమాలలు వేసి స్వాగతం పలకడం జరిగినది, కొన్ని అనివారికకారణాలవల్లచైతన్యకృష్ణారెడ్డిప్రచారంకు తాత్కాలికంగా దూరంగా ఉన్నప్పటికీ వేలూరు.కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సీనియర్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్న వైనం వలన పలువురు సీనియర్ నాయకులను కలుపుకొని పోవడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నాడు, గెలుపే ధ్యేయంగా సాగుతున్న ప్రచార కార్యక్రమంలో వేలూరు. మురళి కృష్ణ రెడ్డి, కందమూడి. శివకుమార్ పి.రమేష్ నాయుడు,మండల

అధ్యక్షుడు సంచి. కృష్ణయ్య, లోకేష్ నాయుడు, రాకేష్ రెడ్డి, వేలూరు. కళ్యాణ్ రెడ్డి మల్లికార్జున్, రెడ్డి మాధవరెడ్డి, చిట్టి రెడ్డి, డి. నాగేందర్ రెడ్డి మండల నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పురపోరులో ముగిసిన ప్రచార పర్వం

- చివరి రోజు టాప్గేర్లో మంత్రి నారాయణ.
- కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం
- శాశ్వత పట్టాల లబ్ధిదారుల ఘన స్వాగతం.
- అభివృద్ధి కొనసాగాలంటే కూటమిని గెలిపించాలని పిలుపు

నెల్లూరు:అక్టోబర్ 30 (పెన్ పవర్ ప్రతినిధి)
నెల్లూరు నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. చివరి రోజున మంత్రి పొంగూరు నారాయణ ప్రచారంలో మరింత దూకుడు ప్రదర్శించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పావులు కదిపారు. ముఖ్యంగా బీజేపీ, జనసేన పోటీ చేస్తున్న డివిజన్లపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్షోలు, ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. సతీమణి రమాదేవి, అల్లుడు పునీత్తో కలిసి 21వ డివిజన్ సర్వేపల్లి కాలువ కట్టపై నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది.

పట్టాలిచ్చిన మంత్రికి ఘన స్వాగతం
సర్వేపల్లి కాలువ కట్ట నివాసితులకు ఏళ్ల తరబడి వేధిస్తున్న ఇళ్ల సమస్యకు పరిష్కారం చూపుతూ శాశ్వత ఇంటి పట్టాలు మంజూరు చేయించిన మంత్రి నారాయణకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. రహదారిపై పూలు పరిచి కృతజ్ఞత చాటుకున్నారు. మహిళలు మంత్రి దంపతులకు గుమ్మడికాయతో దిష్టి తీసి, మంగళహారతులు ఇచ్చారు. పట్టాల రూపంలో తమ నివాసాలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ స్పందనను అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణగా కూటమి నేతలు అభివర్ణించారు.

బీజేపీ, జనసేన అభ్యర్థుల గెలుపుపై గురి
చివరి రోజు ప్రచారంలో భాగంగా 68వ డివిజన్తో పాటు బీజేపీ అభ్యర్థి బరిలో ఉన్న 13వ డివిజన్లో మంత్రి కుటుంబం అభ్యర్థులతో కలిసి రోడ్షోలు నిర్వహించింది. జనసేన అభ్యర్థి గుణుకుల విజయలక్ష్మి, బీజేపీ అభ్యర్థి కావ్య, టీడీపీ అభ్యర్థి శైలజతో పాటు మేయర్ అభ్యర్థి రూప్కుమార్ యాదవ్ను భారీ మెజారిటీతో గెలిపించాలని నారాయణ కోరారు. కూటమి ధర్మంలో భాగంగా మిత్రపక్షాల అభ్యర్థుల విజయానికి మంత్రి స్వయంగా ప్రచారం చేయడం చివరి రోజు కార్యక్రమాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

అభివృద్ధి పనులపై నారాయణ వివరణ
నెల్లూరులో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మంత్రి నారాయణ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. 2014లో అండర్గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి ప్రాజెక్టుల కోసం రూ.1,100 కోట్లు తీసుకొచ్చామని, రూ.940 కోట్లతో 90 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మిగిలిన పనులు పూర్తి చేయకపోవడంతో రూ.160 కోట్ల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించామని చెప్పారు.
భగత్సింగ్ కాలనీ, సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతాల ప్రజల దీర్ఘకాలిక నివాస సమస్యలను పరిష్కరించామని పేర్కొన్నారు. ఇప్పటికే 2,600 శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశామని, మరో 4,500 పట్టాలను సంక్రాంతి నాటికి అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.
గతంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన నివాస ధ్రువీకరణ పత్రాలకు, తమ ప్రభుత్వం

అందించిన చట్టబద్ధమైన శాశ్వత పట్టాలకు తేడా ఉందని నారాయణ వివరించారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని, చెప్పిన పనులను చేసి చూపిస్తున్నామని పేర్కొన్నారు. నగరంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లలో కూటమి అభ్యర్థులను, మేయర్గా రూప్కుమార్ యాదవ్ను ఆశీర్వదించాలని కోరారు.
అభివృద్ధికి మరో అవకాశం ఇవ్వండి: రూప్కుమార్
మంత్రి నారాయణ నాయకత్వంలో నెల్లూరు నగరం ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చెందుతోందని మేయర్ అభ్యర్థి రూప్కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రోడ్లు, సైడ్ కాలువల పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నారని తెలిపారు. అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తూ దోమల సమస్యను తగ్గించి నగరాన్ని మెరుగైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.
నారాయణ మద్దతుతో ప్రజల్లోకి వెళుతున్న కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తే నగర అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని రూప్కుమార్ హామీ ఇచ్చారు. నవంబర్ 1న జరిగే పోలింగ్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన: ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి భారీ విజయం అందించి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌ను తీసుకురావాలి
- సూపర్ సిక్స్ హామీల అమలుతో కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచింది: ఎంపీ
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ.13 వేల కోట్ల హ్యామ్ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు
- పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖల్లో మార్పులు
- రూప్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు మేయర్‌గా గెలిపించి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నెల్లూరు అక్టోబర్ 30 (పెన్ పవర్ ప్రతినిధి)

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించి డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌గా మార్చాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని వీపీఆర్ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ నెల్లూరు మేయర్ కూటమి అభ్యర్థి పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్ , జనసేన నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు బీజేపీ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు గారితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడారు.

సూపర్ సిక్స్ హామీల అమలులో చిత్తశుద్ధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిందని, సూపర్ సిక్స్ హామీలను పక్కాగా అమలు చేస్తూ సంక్షేమ పాలనకు పెద్దపీట వేస్తోందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మేలు చేకూర్చేలా పాలన సాగిస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదని స్పష్టం చేశారు. సుమారు రూ.13 వేల కోట్ల హ్యామ్ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

నెల్లూరు నగరంతో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు తెలిపారు. అదేవిధంగా పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాల రూపురేఖలను మారుస్తూ గ్రామీణ ప్రాంతాల్లోనూ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామన్నారు. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టాలి స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కాదని, తమ ప్రాంతాల భవిష్యత్తు అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ఎన్నికలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకుని అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడిన కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసి డబుల్ ఇంజిన్ సర్కార్‌కు మరింత బలాన్ని చేకూర్చి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు దిశగా సహకరించాలని కోరారు.

నెల్లూరు ప్రగతికి కూటమి అభ్యర్థులను గెలిపించాలి

నెల్లూరు నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. రూప్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు మేయర్‌గా గెలిపించి నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలన మరింత బలోపేతం కావాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థుల విజయం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు.

ఓటర్లంతా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ

గుంటూరు,పెన్ పవర్,అక్టోబర్ 30:
గుంటూరు నగరపాలక సంస్థ, తెనాలి మున్సిపాలిటీలకు నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బంది నియామకం, భద్రతా ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు.

శుక్రవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 596 పోలింగ్ కేంద్రాలు, తెనాలి మున్సిపాలిటీ పరిధిలో 185 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 781 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. గుంటూరులో 4,514 మంది, తెనాలిలో 1,185 మంది సిబ్బందిని ఎన్నికల విధులకు కేటాయించినట్లు వెల్లడించారు. అక్టోబర్ 31న ఎన్నికల సామగ్రిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.గుంటూరులో 6 లక్షల 18 వేల 714 మంది, తెనాలిలో లక్షా 57 వేల 89 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ వివరించారు. తెనాలిలో ఒక వార్డు ఏకగ్రీవం కావడంతో గుంటూరులో 76, తెనాలిలో 51 వార్డులకు కలిపి మొత్తం 127 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నవంబర్ 3న ఓట్ల లెక్కింపు

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 3వ తేదీన నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గుంటూరు ఎన్నికలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో, తెనాలి ఎన్నికలకు వి.ఎస్.ఆర్. కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఎన్నికల భద్రత కోసం సుమారు 1,200 మంది పోలీసు సిబ్బందిని నియమిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరిషత్ ఎన్నికల తేదీల్లో మార్పు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 5వ తేదీన, ఓట్ల లెక్కింపు నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఏడు ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవమైనట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది

ఓటు హక్కు వినియోగించుకునేందుకు అక్టోబర్ 30, 31 తేదీల్లో అన్ని మండలాల్లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు వివరించారు. గుంటూరు, తెనాలి ప్రజలందరూ ఎన్నికల్లో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి పాల్గొన్నారు.

తెనాలి అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి

గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 30,
ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ప్రచారం తెనాలి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెనాలి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. తెనాలిలోని శివాజీ చౌక్ నుంచి గాంధీ బొమ్మల సెంటర్, మార్కెట్ ఏరియా మీదుగా మున్సిపల్ భవనం వరకు ప్రచారం కొనసాగింది.

ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 2024 ఎన్నికల సమయంలో నాదెండ్ల మనోహర్‌ను గెలిపిస్తే నిధులు తీసుకొచ్చి తెనాలి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చానని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం మనోహర్ తెనాలి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో అధ్వానంగా ఉన్న తెనాలిమంగళగిరి రహదారిని అద్భుతంగా తీర్చిదిద్దడంలో ఎమ్మెల్యే కృషి ఉందన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచామని పేర్కొన్నారు. తెనాలి మున్సిపల్ భవనాన్ని సైతం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

పట్టణ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పెమ్మసాని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును వృథా చేయకుండా కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

తెనాలి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తోటకూర వెంకట రామారావు మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తుతో పాటు తెనాలి పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. గత పాలనలో సంక్షేమం పేరుతో మోసం జరిగిందని, అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో వేల కోట్ల రూపాయల నిధులతో తెనాలి పట్టణంతో పాటు గుంటూరు పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తోటకూర వెంకట రామారావు విజ్ఞప్తి చేశారు.

టీడీపీలో చేరిన మాజీ వార్డు సభ్యులు రేవూరు వెంకటస్వామి

- చెన్ను సోదరుల సమక్షంలో చేరిక

నెల్లూరు అక్టోబర్30(పెన్.పవర్ ప్రతినిధి)
వైసీపీ రాపూరు దళితవాడ నుండి 30 కుటుంబాలు చేరికలి
పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చెన్ను అశోక్ రెడ్డి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం : చెన్ను తిరుపాల్ రెడ్డి, చెన్ను అశోక్ రెడ్డిసీనియర్ జర్నలిస్ట్, మాజీ వార్డు సభ్యులు రేవూరు వెంకటస్వామి ఆధ్వర్యంలో వైసీపీ మద్దత్తుదారులు టీడీపీలో చేరిక
తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ వార్డు సభ్యులు రేవూరు వెంకటస్వామి

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి, కొండ్లపూడి రాఘవరెడ్డి, యంయంటీ మధురెడ్డి, తిక్కమనేని ప్రసాద్‌నాయుడు,మాలేపాటివెంకటరమణారెడ్డి, కూనిపోగు కన్నయ్య, కూకటి పెంచలయ్య యాదవ్ జడ్పీటీసీ అభ్యర్థి మొలకల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ప్రభావతమ్మ

పెళ్లకూరు,పెన్ పవర్, అక్టోబర్ 30
పెళ్లకూరు మండల వైఎస్సార్సీపీ జడ్పిటిసి అభ్యర్థిగా కామారెడ్డి సత్యనారాయణరెడ్డి నెల్లూరు సెంట్రల్ జైలు నుండి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీలో ఉన్న సందర్భంగా ఆయన సతీమణి ప్రభావతమ్మ, కుమార్తె కామిరెడ్డి. రజిని, శుక్రవారం తనదైన శైలిలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది, ఉదయం రాసునూరు గ్రామంలో గ్రామ మహిళలు, ప్రజలు హారతులు ఇచ్చి శాలువాలు కప్పి స్వాగతం పలికారు, వైఎస్ఆర్సిపి మండల నాయకులతో కలిసి ప్రతి గ్రామములో ఆయా గ్రామాల గ్రామ దేవతలకు పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించడం జరిగినది, అందులో భాగంగా రోసనూరు, బంగారం పేట, మోదుగుల పాలెం, అర్ధ మాల,అర్లపాడు, సీఎన్ పేట,చెంబెడు మొదలైన గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నన్నం. ప్రిస్కిల్లా, మండల ప్రెసిడెంట్ ఒబ్బు. వెంకటరత్నం, వెల్లు.మోహన్, సత్యం రాజు, మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని వహీదా షబ్బీర్ ఇంటింటి ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న ఆమంచి కృష్ణమోహన్, మేడిద దివ్య సుధాకర్

చీరాల, అక్టోబరు 30 (పెన్ పవర్):
చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వహీదా షబ్బీర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని మేడిద దివ్య సుధాకర్ హాజరై ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వార్డులోని పలు ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించిన వారు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వహీదా షబ్బీర్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

ప్రచారంలో భాగంగా ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి గెలిపిస్తే చీరాల పట్టణ

అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజా సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సర్వోదయ కాలనీలో ఉప్పాల దీప్తి ఇంటింటి ప్రచారం

- ఓటర్లను కలుస్తూ మద్దతు కోరిన ఎంపీటీసీ అభ్యర్థిని

వేటపాలెం, అక్టోబరు 30 (పెన్ పవర్):
వేటపాలెం పంచాయతీ పరిధిలోని సర్వోదయ కాలనీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిని ఉప్పాల దీప్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఉప్పాల దీప్తి ప్రచారానికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి తరఫున ప్రజల మద్దతు కోరుతూ ప్రచారాన్ని కొనసాగించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాధు రాఘవరావు, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బీరక సురేంద్ర, మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ ఖాదర్, ముస్లిం నాయకుడు షరీఫ్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

28వ వార్డులో నాగలక్ష్మి ఇంటింటి ప్రచారం

- డ్రైనేజీ, రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి.. క్లినిక్ ఏర్పాటు చేస్తామని హామీ

చీరాల, అక్టోబర్ 30 (పెన్ పవర్):
చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని పోలుదాసు నాగలక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తన భర్త పోలుదాసు వెంకట ఫణికుమార్‌తో కలిసి వార్డులోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

ప్రచారంలో భాగంగా నాగలక్ష్మి మాట్లాడుతూ.. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. అధ్వానంగా ఉన్న రహదారులను అభివృద్ధి చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

అలాగే స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వార్డులో క్లినిక్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. ఈ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించి

ఆశీర్వదించాలని వార్డు ప్రజలను నాగలక్ష్మి అభ్యర్థించారు.

డా. దక్షిణామూర్తి కుటుంబానికి పెమ్మసాని పరామర్శ

గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 30,
ప్రముఖ సీనియర్ వైద్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డా. పాటిబండ్ల దక్షిణామూర్తి కుటుంబాన్ని వారి నివాసానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం వెళ్ళి పరామర్శించారు.

దక్షిణామూర్తి కుటుంబానికి పెమ్మసాని తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా దక్షిణామూర్తి గారి మరణం వైద్య రంగానికి, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

సుదీర్ఘకాలం వైద్యులుగా ప్రజలకు సేవలందించడంతో పాటు, తెలుగుదేశం పార్టీ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు పాటిబండ్ల దక్షిణామూర్తి అందించిన సేవలను మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని

ఆకాంక్షిస్తూ, దక్షిణామూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

పేదోడి నడ్డి విరుస్తున్న పెరుగుతున్న ధరలు, భారమవుతున్న బతుకులు

పెన్ పవర్,అక్టోబర్ 31

రెండు నెలల కింద ఉన్న సన్న బియ్యం ధర 56 రూపాయలు ఉండగా ఇప్పుడు సెంచరీ కొడుతూ 90 రూపాయల కేజీ సన్న బియ్యం అయింది. సామాన్యులు ఏం కొనాలి ఏం తినాలి అని తలబాదుకుంటున్నారు. నెలాఖరున జీతం పడిందన్న మెసేజ్ చూసి ఆనందించే రోజులు పోయాయి. ఇప్పుడు ఆ మెసేజ్ వచ్చిన గంటలోపే పాల బిల్లు, గ్యాస్, అద్దె, పిల్లల ఫీజులు లెక్కేసుకుని నిట్టూర్చడమే మిగిలింది. జీతం మాత్రం అదే. కొనుగోలుశక్తి ప్రతి నెలా తగ్గిపోతోంది. సామాన్య ప్రజానీకం, మధ్యతరగతి భాషలో పరిస్థితి ఏమీ కొనేటట్టు లేదు. ఏమీ తినేటట్టు లేదు. ఇది ఎవరో ఊహించి చెబుతున్న మాట కాదు. కేంద్ర ఆర్థిక శాఖ ఆర్థిక వ్యవహారాల విభాగం తాజా నెలవారీ సమీక్షలో, వాతావరణం, భౌగోళిక రాజకీయాలు, యుద్ధ వాతావరణం, ద్రవ్య విధానం అనే ఒత్తిళ్లు కలిసి ధరల ముప్పును పెంచుతున్నాయని అంగీకరించింది. ముంచుకొస్తున్న పర్యావరణ మార్పులతో బలమైన ఎల్‌నినో రబీ పంటను దెబ్బ తీయవచ్చు. నిరంతరం మారుతున్న అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులతో ముడి చమురు ధరల పెరుగుదల, అమెరికా ఫెడరల్ బ్యాంకు సెప్టెంబరులో చేసిన వడ్డీ పెంపు, దిగుమతి చేసుకొనే వస్తువుల ద్రవ్యోల్బణాన్ని ఇంకా పెంచవచ్చు. రష్యా చమురు కొనే దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి ఇచ్చే కొత్త చట్టం కూడా అనిశ్చితిని పెంచింది.

రష్యా ఇచ్చిన రాయితీల వలన ప్రజలు కొన్న పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. గత సంవత్సర కాలంలో లీటర్ పెట్రోలు, డీజిల్ ధరలు దాదాపు రూ.ఎనిమిదిన్నర, వంట గ్యాస్ సిలిండర్ రూ.89, లీటర్ పాలు రెండు రూపాయలు పెరిగాయి. బియ్యం ధర రోజుకొక తీరుగా పెరుగుతోంది. కిలో కందిపప్పు, మినప పప్పు,

పెసర పప్పు, శనగ పప్పు ధరలు రూ. 10 నుంచి రూ.16 వరకు పెరిగాయి. వంట నూనెలు, కూరగాయల ధరలు అంతు లేకుండా పెరుగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు గత 20 రోజుల లోనే 150 శాతం పెరిగాయి. కుటుంబ, నెల జీతాలను బట్టి జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలను ఈ శారాఘాతం కోలుకోలేని దెబ్బతీస్తున్నది. పేద, మధ్యతరగతి బడ్జెట్‌లో సింహభాగం తిండి, వంట నూనెలు, కూరగాయలు, రవాణా, మందులకే పోతుంది, ఇవే ఎక్కువగా పెరిగేవి. పేదవాడి జీవితంపై అది ఎంతో ప్రభావం చూపిస్తుంది. అసంఘటిత రంగంలో, కాంట్రాక్టు ఉద్యోగాల్లో, చిన్న ప్రైవేటు సంస్థల్లో జీతాల పెంపు దాదాపు మర్చిపోయిన మాట.

ధరలు పెరుగుతున్నాయి, ఆదాయాలెక్కడ ?

ఉపాధి విషయంలో ప్రభుత్వ నివేదికే ఒక చేదు నిజం చెప్పింది. అమెరికాతో వాణిజ్య అనిశ్చితి, సుంకాల ఒత్తిడి, చమురు ధరల అస్థిరత, ప్రపంచ కృత్రిమ మేధ పోటీలో భారత్‌కు పెట్టుబడులను ఆకర్షించడం కష్టమవుతోందని అంగీకరించింది. పెట్టుబడి లేకపోతే కొత్త ఉద్యోగాలు ఎక్కడినుంచి వస్తాయి? సరఫరా షాక్‌ల వల్ల వచ్చే ద్రవ్యోల్బణం, వృద్ధిని కూడా అడ్డుకుంటుందని నివేదిక చెప్పింది. అంటే ధరలు పెరుగుతూ, ఉద్యోగాలు జీవనోపాధి తగ్గే ప్రమాదం ముంచుకొస్తోంది. ధరలు పెరిగినా వేతనాలు, ఉద్యోగాలు, ఉపాధి, ఆదాయం కూడా పెరిగితే ఇబ్బంది ఉండదు. అసలు సమస్య అక్కడే ఉంది.

ప్రభుత్వ ఉపాధి సర్వే (పి.ఎల్.ఎఫ్.ఎస్)ప్రకారం ఏప్రిల్ జూన్ మధ్య దేశంలో నిరుద్యోగం 5.4 శాతం ఉంది. పట్టణ యువతలో నిరుద్యోగులు 6.8 శాతం. 1529 ఏళ్ల యువతలో ఇది 15.9 శాతం. ఈ సర్వే మొదలైనప్పటి నుంచి ఇదే అత్యధికం. మహిళలలో నిరుద్యోగం 19.6 శాతం. రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) కూడా ఈ ప్రమాదాన్ని గుర్తించింది. అక్టోబరు 7న రెపో రేటును 5.25 నుంచి 5.50 శాతానికి పెంచింది. రెపో రేటు అంటే ఆర్‌బిఐ బ్యాంకులకు ఇచ్చే అప్పుపై వడ్డీ. అది పెరిగితే బ్యాంకులు ఇచ్చే రుణాల వడ్డీలూ పెరుగుతాయి. ఇకపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం లేదని, పెంచడమో లేదా యథాతథంగా ఉంచడమో మాత్రమే జరుగుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. నిత్యావసర వస్తువుల ధరలు అన్నీ పెరుగుతూనే ఉన్నాయని, ముఖ్యంగా చక్కెర, ఉల్లి ధరలలో ప్రత్యేక పెరుగుదల ఉందని ఒప్పుకుంది. ఈ ఆర్థిక సంవత్సరం సగటు ధరల పెరుగుదల 5.2 శాతం ఉంటుందని, అక్టోబరుడిసెంబరులో 6 శాతానికి చేరవచ్చని అంచనా వేసింది. అదే సమయంలో జూన్ త్రైమాసికంలో దేశవృద్ధి 7.8 శాతం ఉండొచ్చని అంచనా వేసింది. ఆర్థిక వ్యవస్థ పరుగెడుతోందని ప్రభుత్వం చెప్తోంది. కాని ధరలు అంతకంటే వేగంతో పెరుగుతున్నాయి.

ధరలకు కళ్ళెం వేయాల్సింది ప్రభుత్వం కాదా?

పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్ర, రాష్ట్ర పన్నుల భారం తగ్గిస్తే రవాణా ఖర్చు తగ్గి, నిత్యావసరాల ధరలన్నీ దిగివస్తాయి. ఆహార పదార్థాల ధరల నియంత్రణకు బఫర్ నిల్వలు, ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం, బియ్యం, గోధుమలు, పప్పులు, నూనెలకు చౌకగా సరఫరా వంటివి చెయ్యాలి. నిత్యావసర వస్తువులను అత్యధిక స్థాయిలో నిల్వ చేసి, కృత్రిమ కొరతను సృష్టించే బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలనుసమర్థవంతంగా నియంత్రించాలి. తగినంత మొత్తంలో సరఫరా చర్యలు చేపట్టాలి. రైతులకు గిట్టుబాటు ధరలు చెల్లించి నేరుగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సరఫరా చెయ్యాలి. ఎల్‌నినో ముప్పు ఉన్నవేళ రైతుకు మద్దతు ధర, పంట బీమా అంతే అవసరం. కనీస వేతనాలను ధరల సూచీకి అనుసంధానించాలి. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. గ్రామీణ ఉపాధి పథకానికి నిధులను, పని దినాలను పెంచి, పట్టణ ప్రాంతాలకూ అలాంటి హామీ విస్తరించాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు చౌకగా రుణాలను ఏర్పాటు చెయ్యాలి. ఎక్కువ మందికి ఉపాధి కల్పించే వస్త్రాలు, ఆహార శుద్ధి, నిర్మాణం, ఆరోగ్యం, విద్యారంగాల్లో ప్రభుత్వ పెట్టుబడి పెంచాలి. ప్రభుత్వ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. సంపన్నులపై వారసత్వ, సంస్థ పన్నులు విధించటం ద్వారా ప్రభుత్వ ఆదాయ వనరులు పెంచుకోవాలి. ఆ నిధులను సంక్షేమానికి మళ్ళించాలి. సామాన్యుడిపై రెట్టింపు భారం పడుతుంది. ధరల అదుపు కోసం సరఫరా పెంచే వైపు చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆర్థిక వ్యవస్థ ఎంత వేగంగా పరిగెడుతోందన్నది కాదు, ఆ పరుగులో సామాన్యుడు ఎక్కడ ఉన్నాడన్నదే అసలు ప్రశ్న. ధరలు ఆకాశానికి, వేతనాలు నేలకు అంటుతుంటే ఆ వృద్ధికి అర్థమే లేదు. వంటింట్లో ప్రతి ఇంటి పొయ్యి వెలిగే విధంగా ఉండాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ధరలను నియంత్రించి పేదలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మన భద్రతకు మూలస్థంభం భారత సైన్యం.. వారి త్యాగాలే మన స్వేచ్ఛకు ప్రతీక“

పెన్ పవర్,అక్టోబర్ 31

భారతదేశం నేడు ప్రపంచ వేదికపైశాంతియుతంగా, సుర క్షితంగా వర్ధిల్లుతోందంటే,కోట్లాది మంది ప్రజలు తమ ఇళ్ల లో ప్రశాంతంగా నిద్ర పోతున్నారంటే దానికి ప్రధాన కారణం మన సరిహద్దుల్లో అహర్నిశలు పహారా కాసే భారత సైనికుల త్యాగమే. ఎముకలు కొరికే చలిలో, మండుతున్న ఎండల్లో, ఉరుములు మెరుపులతో కూడిన ప్రతికూల వాతావరణంలోనూ, ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపలా కాస్తున్న జవాన్ల ధైర్యసాహసాలను ఏ ఒక్కరూ విస్మరించలేరు. వారి త్యాగాల ముందు ఈ లోకంలోని ఏ సుఖసంతోషాలు కూడా సరిపోవు.

రాజకీయ నాయకుల స్వార్థం - దేశభక్తి ముందు అన్నీ నశ్వరమే:

నేటి రాజకీయ వ్యవస్థలో కొందరు నాయకులు స్వార్థపూరిత రాజకీయ లబ్ధుల కోసం, కోట్లాది రూపాయలు కూడబెట్టడంలో నిమగ్నమై ఉంటున్నారు. ప్రజాధనాన్ని పణంగా పెడుతూ, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలే ధ్యేయంగా బతుకుతున్న నేతలు ఒకవైపు ఉంటే.. ఎలాంటి ఆశలు లేకుండా, కేవలం దేశభక్తే ఊపిరిగా జీవిస్తున్న సైనికులు మరోవైపు ఉన్నారు. రాజకీయ నాయకులు ఎన్ని సంపాదించినా, ప్రజల సొమ్మును దాచుకున్నా.. దేశం కోసం ప్రాణాలు అర్పించే జవాన్ల త్యాగంతో పోలిస్తే అవన్నీ మట్టితో సమానమే. ప్రజలు ధర్నాలు చేస్తున్నా, నిరసనలు తెలుపుతున్నా పాలకులకు కనీస స్పందన కరువైపోతోంది.

సైనికుల సంక్షేమం ప్రభుత్వాల ప్రథమ బాధ్యత:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి భారత సైన్యానికి, వారి కుటుంబాలకు అత్యున్నత స్థాయి వసతులు, స్వేచ్ఛ, స్వతంత్రాలు మరియు సంక్షేమ పథకాలను ఒదించాలి. సరిహద్దుల్లో ప్రాణాలు కోల్పోతున్న సైనికుల కుటుంబాలను ఆదుకోవడంలో, వారి పిల్లల చదువులు మరియు భవిష్యత్తుకు పూర్తి భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు మరింత చొరవ చూపాలి. కేవలం సెలవు దినాలలో జవాన్లను స్మరించుకోవడం కాకుండా, నిత్యం వారి సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు, మెరుగైన ఆసుపత్రులు, ఆధునిక వసతులు కల్పించడం ప్రభుత్వాల కర్తవ్యం.

ప్రజలందరి నైతిక బాధ్యత:

దేశం కోసం ప్రాణాలర్పించే ప్రతి సైనికుడికి ప్రతి ఒక్క భారతీయుడు సెల్యూట్ చేయాలి. మనకు స్వేచ్ఛను ప్రసాదిస్తున్న ఆ మహా సైనికుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదు. ప్రభుత్వాలు, ప్రజలు అందరూ కలిసికట్టుగా మన జవాన్లకు అండగా నిలవడమే మన దేశానికి మనం అందించే నిజమైన నివాళి.

రక్తంలో కొవ్వు పదార్థాల స్థాయి పెరిగితే ప్రాణాలకే ప్రమాదం.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా?

పెన్ పవర్,అక్టోబర్ 31

ప్రస్తుత ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. అందులో ప్రధానంగా రక్తంలో కొవ్వు పదార్థాల స్థాయి అదుపుతప్పడం వల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయి. ముఖ్యంగా మన రక్తంలో ఉండే ప్రత్యేక కొవ్వు పదార్థాల మోతాదు పెరగడం వల్ల గుండె జబ్బుల ముప్పు విపరీతంగా పెరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు ఈ కొవ్వు పదార్థాలు ఏమిటి, ఇవి పెరగడానికి ప్రధాన కారణాలు ఏమిటి, వీటి వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు వాటిని ఎలా నియంత్రించుకోవాలో ఈ ప్రత్యేక కథనంలో తెలుసుకుందాం.

రక్తంలో కొవ్వు పదార్థాలు అంటే ఏమిటి? - అవి శరీరంలో ఎలా మారుతాయి?

ఇవి మన శరీరంలో మరియు రక్తంలో సహజంగా ఉండే ఒక రకమైన కొవ్వు పదార్థాలు. మనం ప్రతిరోజూ తీసుకునే ఆహారం ద్వారా అందే శక్తిలో, తక్షణ అవసరానికి పోను మిగిలిన అదనపు కేలరీలు శరీరంలో కొవ్వులుగా రూపాంతరం చెందుతాయి. ముఖ్యంగా మనం తినే పిండి పదార్థాలు మరియు నూనె పదార్థాలు ఈ కొవ్వులుగా మారుతాయి. ఈ కొవ్వులు శరీరానికి అవసరమైనప్పుడు శక్తిని నిల్వ ఉంచడానికి ఉపయోగపడతాయి. అయితే, రక్తంలో వీటి మోతాదు మోతాదుకు మించి ఎక్కువైతే మాత్రం అది తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. సాధారణ ఆరోగ్య స్థితిలో రక్తంలో ఈ కొవ్వుల స్థాయి సాధారణ పరిమితికి లోబడి ఉండాలి. ఒకవేళ ఆ స్థాయి కంటే ఎక్కువగా నమోదైతే అది శరీరానికి ప్రమాద హెచ్చరికగా భావించాలి.

ఎవరికి ఈ సమస్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది?

కొంతమందిలో జీవనశైలి మరియు జన్యుపరమైన కారణాల వల్ల ఈ కొవ్వుల స్థాయిలు వేగంగా పెరుగుతుంటాయి. ముఖ్యంగా క్రింది వర్గాల వారికి ఈ సమస్య వచ్చే ముప్పు చాలా ఎక్కువ:

అధిక కొవ్వు ఆహారం: వేయించిన పదార్థాలు, నూనె పదార్థాలు ఎక్కువగా తీసుకునేవారిలో.

ఊబకాయం: శరీర బరువు విపరీతంగా పెరిగి, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయినవారిలో.

మధుమేహం: షుగర్ వ్యాధి అదుపులో లేనివారికి రక్తంలో ఈ కొవ్వులు పెరిగే అవకాశం ఉంది.

అలవాట్లు: క్రమం తప్పకుండా ధూమపానం చేయడం మరియు మద్యం సేవించేవారిలో ఈ కొవ్వుల స్థాయిలు అసాధారణంగా పెరుగుతాయి.

వంశపారంపర్య కారణాలు: కుటుంబంలో ఎవరికైనా ఈ సమస్య ఉంటే జన్యుపరంగా రాబోయే వారికి కూడా వచ్చే అవకాశం ఉంది.

కొవ్వుల స్థాయి పెరిగితే కలిగే ప్రాణాంతక ప్రమాదాలు మరియు సంకేతాలు:

రక్తంలో ఈ కొవ్వుల మోతాదు భారీగా పెరిగితే శరీరం అనేక ముందస్తు సంకేతాలను ఇస్తుంది. వాటిని నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన అనారోగ్యాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది:

గుండె జబ్బులు మరియు పక్షవాతం: రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పోటు మరియు పక్షవాతం వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది.

క్లోమ గ్రంథి వాపు: క్లోమ గ్రంథి వాపునకు గురై తీవ్రమైన పొట్ట నొప్పి మరియు విపరీతమైన వాంతులు అయ్యే సమస్య వస్తుంది. మెదడు రక్తనాళాల సమస్యలు: మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే నాళాల్లో అవరోధాలు ఏర్పడి తీవ్రమైన తల తిరగడం, అలసట మరియు శక్తి పూర్తిగా క్షీణించడం జరుగుతుంది. శరీర బరువు పెరగడం: విపరీతమైన ఊబకాయం మరియు పొట్ట భాగంలో కొవ్వు పెరగడం గమనించవచ్చు.

కంటి చుట్టూ లక్షణాలు: కొన్నాళ్లపాటు ఈ సమస్య అలాగే

ఉంటే కంటి పాపల వద్ద లేదా చర్మంపై చిన్న ఎరుపు లేదా పసుపు రంగు కొవ్వు గడ్డలు ఏర్పడతాయి.

నియంత్రణకు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:

ఆరోగ్యంపై ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. సరైన జీవనశైలి మార్పుల ద్వారా ఈ కొవ్వులను సులభంగా అదుపులో ఉంచుకోవచ్చు:

ఆహారపు అలవాట్లు: ఆహారంలో నూనెలు, మైదా, పంచదార మరియు కార్బోహైడ్రేట్లను తగ్గించి, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాలి.

వ్యాయామం: రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా లేదా నడక చేయడం ద్వారా శరీరంలోని అదనపు కేలరీలు కరిగి కొవ్వు అదుపులోకి వస్తుంది.

వ్యసనాలకు దూరం: ధూమపానం మరియు మద్యపాన అలవాట్లకు పూర్తిగా స్వస్తి చెప్పాలి. వైద్యుల పర్యవేక్షణ: ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ, వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా గుండెను సురక్షితంగా కాపాడుకోవచ్చు.

పిల్లలలో “నా హక్కులు నా బాధ్యత“ అనే భావన కలగాలి........సిస్టర్ విద్యా

విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 30,

తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో 30-10-2026న గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాలల హక్కులు గురించి వర్క్ షాప్ నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సిస్టర్ విద్యా మాట్లాడుతూ ఈప్రాజెక్ట్ ద్వారా మేము పిల్లలకు వారి హక్కులపట్ల అవగాహన కల్పించడం వారి భవిష్యత్తుకు మరియు సమాజ శ్రేయస్సుకు ఎంతో ముఖ్యమైన “బాలల హక్కులపై పిల్లలతో వర్క్‌షాప్“ నిర్వహించడం ద్వారా వారికి వారి హక్కుల గురించి ఆటపాటల ద్వారా వివరించ గలుగుతున్నాం అని ఇలా నేర్పించటం వలన వారు ఎక్కువ కాలం గుర్తు పెట్టుకుంటారని చాలా సులభంగా,అర్థమయ్యే రీతిలో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామని ఈ వర్క్ షాప్ వల్ల పిల్లలకు వారి ప్రాథమిక హక్కుల గురించిఅవగాహనకల్పించడం,తమకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఎలా స్పందించాలో నేర్పించడం,తోటి పిల్లల హక్కులను గౌరవించేలా చేయడం జరిగిందని ఈ వర్క్‌షాప్‌లో పిల్లలు చర్చించాల్సిన ముఖ్యమైన బాలల హక్కులు జీవించే హక్కు మంచి ఆహారం, స్వచ్ఛమైన నీరు,ఆశ్రయం మరియు ఆరోగ్య సంరక్షణ పొందే హక్కు రక్షణ పొందే హక్కు హింస, వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ మరియు శోషణ నుండి రక్షణ,అభివృద్ధి చెందే హక్కు నాణ్యమైన విద్య,ఆటలు, మరియు మానసిక, శారీరక ఎదుగుదలకు కావాల్సిన అవకాశాలు,

భాగస్వామ్య హక్కు తమకు సంబంధించిన విషయాలలో తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ హక్కు గురించి గ్రూప్ డిస్కర్షన్ ద్వారా పిల్లలు వారి అభిప్రాయాలు వ్యక్త

పరచటం జరుగుతుందని అన్నారు.తర్వాత అత్తోట పోతురాజు మాట్లాడుతూ పిల్లలకు బోర్ కొట్టకుండా, విషయాలు త్వరగా అర్థం కావడానికి ఆటలు మరియు క్విజ్ ద్వారా హక్కుల గురించి వివరించడం మరియు చిన్న చిన్న ప్రశ్నలు అడగడం, చిత్రలేఖనం“మీకు నచ్చిన ప్రపంచం“ లేదా “మీ హక్కులు“ అనే అంశాలపై బొమ్మలు వేయించడం,గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ మరియు బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై చిన్న కథలు చెప్పడం, నిజ జీవిత సంఘటనల కథల ద్వారా హక్కుల ప్రాధాన్యతను వివరించడం జరిగిందని ఏదైనా ఆపద వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేయాలని పిల్లలకు నేర్పించి సమస్య వస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా వారికి నమ్మకం ఉన్న పెద్దలతో చెప్పుకునే ధైర్యాన్ని ఈకార్యక్రమం ద్వారా పిల్లలకు నేర్పించటం జరిగినదని ఈ వర్క్‌షాప్ ముగిసే సమయానికి పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరగి “నా హక్కులు నా బాధ్యత“ అనే భావన వారిలో కలిగినది అని అన్నారు ఈ కార్యక్రమంలో చైతన్య బాలల పార్లమెంట్,మదర్ థెరిస్సా కిషోర బాలికల గ్రూపులు పాల్గొన్నాయి.

పురపాలక ఎన్నికల ప్రచారానికి శుక్రవారం సాయంత్రంతో తెర: పటిష్ట బందోబస్తు ఏర్పాటు



చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 30 :

చిలకలూరిపేట పురపాలక సంఘం పరిధిలో వచ్చే నెల 1వ తేదీన మునిసిపల్ సాధారణ ఎన్నికలు-2026 జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ప్రకారం ఈ రోజు సాయంత్రం 5:00 గంటలకు అభ్యర్థులందరూ ప్రచారాన్ని నిలిపివేయాలని కమిషనర్ మరియు అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ ఆదేశించారు. నిబంధనల మేరకు పట్టణంలోని అన్ని బార్‌లు, వైన్ షాపులను మూసివేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

మొగల్తూరులో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

- సీఎంతో కలిసి పర్యటించిన రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ

గుంటూరు : పెన్ పవర్, అక్టోబర్, 30,

ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు. నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరు మండలంలో సీఎం పర్యటించారు. ఈ పర్యటనలో రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వ్యవసాయ పంటలు, కొబ్బరి తోటలు, భారీ వర్షాలకు కూలిపోయిన ఇళ్లు, దెబ్బతిన్న దుకాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం పునరావాస కేంద్రాలను సందర్శించి, అక్కడ ఆశ్రయం పొందుతున్న బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి





కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ స్తంభాలు, ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని, సాధారణ పరిస్థితులు త్వరగా నెలకొనేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

డివైడర్‌ను ఢీకొట్టిన బొలెరో

చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, అక్టోబర్ 30 :

యడ్లపాడు: జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గుంటూరు నుంచి చిలకలూరిపేట వైపు వెళ్తున్న ఈ వాహనం యడ్లపాడు సమీపానికి చేరుకోగానే, మితిమీరిన వేగం, డ్రైవర్ నిద్రమత్తుతో పాటు అకస్మాత్తుగా టైర్ పంక్చర్ కావడంతో ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో బొలెరో తీవ్రంగా ధ్వంసమవగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు వెనుక వస్తున్న వాహనాలు సకాలంలో ఆగడంతో పెద్ద ముప్పు తప్పింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మేము కూడా అంతే ఆర్గానిక్ ఎలక్షన్స్ కు వెళుతున్నాం!

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల రాజకీయాన్ని ఆర్గానిక్ వ్యవసాయంతో పోల్చిన ఆయన గుంటూరు మేయరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాడికొండ శ్రీదేవి తరఫున తమ పార్టీ మద్యం, డబ్బు పంచమని, గెలిపిస్తే మంచి పాలన అందిస్తామని వ్యాఖ్యానించారు. తాము నగరంలో ఆర్గానిక్ ఎలక్షన్స్ చేస్తామని అంబటి వ్యాఖ్యానించారు. “ఆర్గానిక్ వ్యవసాయం తెలుసు కదా’ మందులు వేయరు, ఎరువులు వేయరు. కానీ, పంట చాలా రుచిగా ఉంటుంది. మేము కూడా అంతే ఆర్గానిక్ ఎలక్షన్స్ కు వెళుతున్నాం, మందులు, ఎరువులు వేయం” అంటూ చెప్పారు. పరోక్షంగా తాము ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయమని, మద్యం సరఫరా చేయమని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో తాము ఘోరంగా ఓడిపోయామని వ్యాఖ్యానించిన అంబటి తమ పార్టీ తరఫున ఎన్నికల్లో ఎటువంటి ఖర్చు చేయమని విస్పష్టంగా ప్రకటించడం హాట్ టాపిక్ అవుతోంది. విపక్షం వైసీపీలో మంచి మాటకారిగా అంబటి రాంబాబుకు పేరుంది. ముఖ్యంగా అధికార కూటమి పాలనను తనదైన శైలిలో విమర్శిస్తూ నిత్యం మీడియాను ఆకర్షిస్తుంటారు అంబటి. రెండు రోజుల క్రితం రాష్ట్రంలో ధరల పెరుగుదలను ఎండగడుతూ ‘బియ్యం కిలో వంద రూపాయలు అయినందుకు చంద్రబాబు, లోకేశ్ కు ట్యాంక్స్’ అంటూ ట్వీట్ చేసి అధికార పక్షంపై వ్యంగ్యాస్త్రాన్ని సంధించారు. ఒక్క మాటతో తమ అజెండాను వివరించిన అంబటి, ప్రజలు నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యను హైలెట్ చేశారని అంటున్నారు. ఇక తాజాగా తమ పార్టీ పరిస్థితిని వివరిస్తూ ఆర్గానిక్ ఫార్మింగ్ ను ఉదహరించడంపై నెట్టింట ఆసక్తికర చర్చ జరుగుతోంది.

ఆర్గానిక్ ఫార్మింగ్ కు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమ పార్టీ కూడా ఆర్గానిక్ ఎన్నికలకు వెళుతున్నట్లు అంబటి చెప్పడం ఆకర్షించిందని అంటున్నారు. ఓడిపోయిన తమ వద్ద డబ్బు లేదని చెప్పడంతోపాటు తమ పార్టీ తరఫున నిలిపిన అభ్యర్థి సైతం పేద ఆర్యవైశ్య కులానికి చెందిన వారంటూ చెప్పి ఆ వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేశారని అంటున్నారు. ఇదే సమయంలో ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన ప్రముఖులు తమ అభ్యర్థి తాడికొండ శ్రీదేవికి పార్టీలకు అతీతంగా ఓటు వేయాలని, ప్రతి ఒక్కరూ రూపాయి చొప్పున సాయం చేయాలని కోరారు. నోటు ఇవ్వాలి.. ఓటు వేయాలి అంటూ ఆయన ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు.టీడీపీ అభ్యర్థి ఆర్థికంగా ఉన్నవారని, వారిని డబ్బుతో ఢీకొట్టలేమని అంబటి పరోక్షంగా అంగీకరించారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.డబ్బు ఖర్చు చేయనిదే ఎన్నికల్లో పాల్గొనలేని నేటి పరిస్థితుల్లో అంబటి చేసిన తాజా వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. ప్రధానంగా ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి నుంచి ఎలాంటి తాయిళాలు ఆశించవద్దని పార్టీ కేడర్ తోపాటు ఓటర్లకు మాజీ మంత్రి అంబటి సంకేతాలిచ్చారని విశ్లేషిస్తున్నారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో అధికార కూటమి, వైసీపీ మధ్య పోటీపై రకరకాల విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా అధికారపక్షం తీరుపై విపక్షం ఘాటు విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి అంబటి ఓటర్లను ఆలోచనలకు గురిచేసేలా మాటలతో మాయ చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పోలింగ్ కి కౌంట్ డౌన్ : జనం నాడి చిక్కుతుందా ?

ప్రభుత్వంతో కలసి నడవాలని మెజారిటీ జనాలు అనుకుంటారు. దాంతో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల మీద పెద్దగా అంచనాలు అయితే రాజకీయంగా లేకపోయినా కొన్ని చోట్ల నుంచి వచ్చే విలక్షణ తీర్పులు మాత్రం ప్రత్యేకం అవుతాయి. వాటినే పట్టుకుని నిశితంగా పరిశీలన చేయడం జరుగుతుంది.

ఏకమొత్తంగా అంటూ :

ఇక ఏకమొత్తంగా నూరు శాతం స్ట్రైక్ రేట్ ని కూటమి పార్టీలు సాధించాలని ఆ వైపు నుంచి ఘనమైన నినాదం వినిపిస్తోంది. 2024లో వచ్చిన రిజల్ట్ నే రిపీట్ చేయాలని కూడా కూటమి పార్టీలు కోరుకుంటున్నాయి. అదే సమయంలో రెండున్నరేళ్ల పాలన అంటే సగం పూర్తి అయినట్లే. దాంతో ఎక్కడో ఒక చోట అసంతృప్తి ఉంటుంది అని దానిని వెలికి తీస్తే తమకు 2029 ఎన్నికలకు దారి దొరికినట్లే అని విపక్ష వైసీపీ భావిస్తోంది. అందుకే ఈసారి స్థానిక ఎన్నికల్లో గట్టిగా తేల్చుకోవాలని వైసీపీ భావిస్తోంది. మొత్తం ఫలితాలు ఒక్కలా ఉండవని ఎంతో కొంత తేడా కనిపించినా అది తన విజయంగా భావించాలని దానినే పెద్దది చేసి చూపించాలని తద్వారా ప్రజల నాడిని పట్టుకుని ఇదే రేపటి సార్వత్రిక ఎన్నికల్లో తీర్పుగా మార్పుగా చూడాలని వైసీపీ భావిస్తుంది అన్నది కూడా ఉంది.

మంచిదే కదా :

అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ మాత్రం ప్రతికూలత ఎక్కడ వచ్చినా దానిని సరిదిద్దుకునే చాన్స్ అధికార కూటమికి కచ్చితంగా ఉంటుంది. చేతిలో ఇంకా సగం పాలన ఉంటుంది కాబట్టి ఆ విధంగా చక్కబెట్టుకుని 2029 నాటికి గట్టిగా జనం వద్దకు వెళ్ళవచ్చు. అలా జనం ఏమనుకుంటున్నారు అన్నది తెలియడం అధికారంలో ఉన్న వారికే అవసరం అని అంటున్నారు. మరి అలా జరుగుతుందా జనం ఎక్కడైనా తమ భావనలు బయట పెడతారా లేదా గుంభనంగా ఉంటూ అధికార కూటమికే జై కొడతారా అన్నదే చూడాల్సి ఉంది. మొత్తం మీద చూస్తే కనుక లోకల్ బాడీస్ లో ఎంతో కొంత జనం నాడి పట్టడానికి పార్టీలే కాదు రాజకీయ విశ్లేషకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి అలా జరుగుతుందా లేదా అన్నదే ఇంట్రెస్టింగ్ మ్యాటర్.

విజయవాడ: పెన్ పవర్:ఏపీలో దాదాపుగా 30 నెలల తరువాత జనాలు ఓటు వేయబోతున్నారు. అయిదు విడతలుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తొలి విడతకు నవంబర్ 1న తెర లేవనుంది. మొదటి విడతలో అర్బన్ బాడీస్ కి ఎన్నికలు జరుగుతున్నాయి. 87 మునిసిపాలిటీస్, 13 కార్పోరేషన్లు మొత్తంగా 100 చోట్ల ఎన్నికలు నిర్వహిస్తున్నారు. నవంబర్ 1వ తేదీ ఏపీలో ఒక బిగ్ జడ్జిమెంట్ డే గా ఉండబోతోంది. ఏపీలో 2024 మే 13న సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. 25 ఎంపీ, 175 ఎమ్మెల్యే సీట్లకు ఒకేసారి నిర్వహించిన ఈ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల అయ్యాయి. ఆ ఎన్నికల్లో టీడీపీ కూటమి 95 సీట్ల షేర్ తో భారీ విజయాన్ని నమోదు చేసింది.

ప్రాధాన్యత అందుకే :

నామమాత్రంగా వైసీపీ మిగిలింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి రెండున్నరేళ్ళ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ మధ్యలో ప్రజల ఆలోచనలు ఎలా ఉన్నాయి, ప్రభుత్వ విధానాల మీద ప్రజలు ఏమనుకుంటున్నారు కూటమి పాలన సంతృప్తిని ఇచ్చిందా లేదా అన్నది ఎంతో కొంత స్థానిక సంస్థల ఎన్నికల రూపంలో తెలుస్తుందా అన్నది అయితే చర్చగా ఉంది. ఎందుకంటే ఈ మధ్యలో మరే ఎన్నిక కానీ ఏ రకమైన తీర్పు కానీ జనం వైపు నుంచి రాలేదు, దాంతో స్థానిక సంస్థల ఎన్నికలకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. దాంతో స్థానిక సంస్థల ఎన్నికలను అటు అధికార కూటమి ఇటు విపక్ష వైసీపీ కూడా చాలా సీరియస్ గానే తీసుకున్నాయి. దాంతో నామినేషన్ల పర్వం నుంచే ఘర్షణ వాతావరణం ఏర్పడింది అని గుర్తు చేస్తున్నారు.

సహజంగా చూస్తే :

ఇక స్థానిక సంస్థల ఎన్నికల తీరు చూస్తే సహజంగా అధికారంలో ఎవరు ఉంటారో వారి వైపే జనం తీర్పు ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వంలో ఉన్న పార్టీలకు ఓటు చేస్తే తమకు మేలు జరుగుతుందని, స్థానికంగా తమ ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతుందని భావిస్తారు. అంతే కాదు

పనబాక కుమార్తెకు కీలక పదవి.. టీడీపీ అధిష్టానం సంకేతాలు

విజయవాడ: పెన్ పవర్:తిరుపతి జిల్లా పరిషత్ మొదటి ఛైర్‌పర్సన్‌గా కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి కుమార్తె డాక్టర్ పనబాక చేతన పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎస్సీ మహిళకు రిజర్వు అయిన తిరుపతి జడ్పీ ఛైర్‌పర్సన్ పదవిని చేతనతోపాటు మాజీ ఎమ్మెల్యే హేమలత ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే యవత, విద్యావంతురాలు అన్న ఆలోచనతో అధిష్టానం డాక్టర్ చేతన పేరుపై మొగ్గు చూపుతోందని టాక్ నడుస్తోంది. ఇప్పటికే డాక్టర్ చేతన పేరును ఖరారు చేసిందని, అధికారిక ప్రకటన ఒక్కటే విడుదల చేయాల్సివుందని అంటున్నారు. సీనియర్ నాయకురాలు పనబాక లక్ష్మి సేవలు, సుదీర్ఘ రాజకీయ అనుభవానికి తగిన న్యాయం చేయాలనే ఆలోచనతో టీడీపీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

తొలి ఛైర్‌పర్సన్‌గా చేతన

తిరుపతి జిల్లా కొత్తగా ఏర్పడిన తర్వాత జిల్లా పరిషత్‌కు జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవి. నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గాలు తిరుపతి జిల్లా పరిధిలోకి చేరడంతో జడ్పీ పరిధి కూడా విస్తరించింది. ఈ నూతన జిల్లా పరిషత్‌కు తొలి ఛైర్‌పర్సన్‌గా విద్యావంతురాలు, యువ నాయకురాలు డాక్టర్ పనబాక చేతన పేరును అధిష్టానం ఖరారు చేసేందన్న ప్రచారం ఆసక్తి రేపుతోంది. శ్రీకాళహస్తి రూరల్ జడ్పీటీసీ సభ్యురాలిగా చేతన ఇప్పటికే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజకీయంలోకి కొత్తగా అడుగుపెట్టినప్పటికీ, మొదటి ప్రయత్నంలోనే జడ్పీటీసీగా ఏకగ్రీవంగా గెలుపొంది తన సత్తా చాటారు. ఇప్పుడు అధిష్టానం అవకాశం ఇస్తే, తిరుపతి జిల్లా పరిషత్‌కు మొట్టమొదటి జడ్పీ ఛైర్‌పర్సన్గా చరిత్రకెక్కే అవకాశముందని అంటున్నారు.

పనబాక లక్ష్మి సీనియార్టీకి గుర్తింపు

కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి 2014 సార్వత్రిక ఎన్నికల అనంతరం టీడీపీలో చేరారు. 2019 సాధారణ ఎన్నికలతో పాటు, ఆ తర్వాత జరిగిన తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికలోనూ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ పట్ల ఆమె చూపిన నిబద్ధత, సీనియార్టీని గుర్తించిన అధిష్టానం ఆమెకు టిటిడి బోర్డు సభ్యురాలిగా అవకాశం కల్పించింది. అయినప్పటికీ, ఆమె ఉన్నత స్థాయి రాజకీయ అనుభవానికి తగినంత గుర్తింపు ఇంకా దక్కలేదన్న అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పనబాక లక్ష్మి కుమార్తె చేతనకు జిల్లా స్థాయిలో అత్యున్నతమైన జడ్పీ ఛైర్‌పర్సన్ పదవిని కట్టబెట్టడం ద్వారా పనబాక కుటుంబానికి తగిన ప్రాధాన్యం ఇచ్చామని స్పష్టం చేయాలని టీడీపీ యోచిస్తోందని అంటున్నారు.

ఉన్నత విద్యావంతురాలు

డాక్టర్ పనబాక చేతన డెర్మటాలజీ (చర్మ వైద్యం)లో ఎండి చేసిన ఉన్నత విద్యావంతురాలు. కేంద్ర మంత్రిగా పనిచేసినా ఎప్పుడూ వినయం, సౌశీల్యం, మృదుభాషణ విడవని పనబాక లక్ష్మి పెంపకంలో పెరిగిన చేతన, అదే సంస్కారాన్ని పుణికిపుచ్చుకున్నారని ప్రశంసలు అందుకుంటున్నారు. రాజకీయంగా ప్రత్యర్థులు కూడా గౌరవించే వ్యక్తిత్వం పనబాక లక్ష్మి సొంతమని, అటువంటి విలువలున్న కుటుంబం నుంచి వచ్చిన చేతన టీడీపీకి అత్యంత గౌరవప్రదమైన అభ్యర్థి అవుతారనడంలో సందేహం లేదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. గతంలో పనబాక లక్ష్మి తిరుపతి లోక్‌సభకు పోటీ చేసిన సమయంలో చేతన విస్తృత ప్రచారం చేశారు. ఇప్పుడు ఆ స్వల్ప రాజకీయ అనుభవంతో ఏకంగా జడ్పీ ఛైర్‌పర్సన్ పీఠం దక్కించుకుంటున్నారని వ్యాఖ్యానిస్తున్నారు.

నిజాయతీపరుడైన అధికారిని కోల్పోయాం..

విజయవాడ: రిటైర్డ్ డీజీపీ ఎన్. బాలసుబ్రహ్మణ్యం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేశ్ తీవ్ర సంతాపంవ్యక్తం చేశారు. బాలసుబ్రహ్మణ్యం నిజాయతీకి, నిబద్ధతకు మారుపేరని, ఆయన మరణం తనను తీవ్ర విచారానికి గురిచేసిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ..

“బాలసుబ్రహ్మణ్యం గారు నిజాయతీ విషయంలో ఎన్నడూ రాజీపడని అధికారి. దృఢమైన నిర్ణయాలు, ప్రగతిశీల ఆలోచనలతో ఆయన ఎంతో గౌరవం సంపాదించుకున్నారు. పోలీసింగ్, ఇంటెలిజెన్స్, రవాణా, ప్రభుత్వ పాలన వంటి వివిధ శాఖల్లో తనదైన ముద్ర వేశారు. సంస్కరణలు, నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని ఆయన నిరంతరం ప్రోత్సహించేవారు. కొన్ని నెలల క్రితం వరకు కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఆయన తన అనుభవంతో విశేష సేవలు అందించారు. అనారోగ్యంతో పోరాడుతున్న సమయంలోనూ అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు” అనివ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నారా లోకేశ్ కూడా బాలసుబ్రహ్మణ్యం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, ఏపీఎస్ఆర్టీసీమాజీ వైస్ ఛైర్మన్ అండ్ ఎండీ బాలసుబ్రహ్మణ్యం అమెరికాలో చికిత్స పొందుతూ కన్నుమూశారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు. “నిజాయతీ, అంకితభావంతో విధులు నిర్వర్తించిముక్కుసూటి మనిషిగా పేరుపొందిన బాలసుబ్రహ్మణ్యం గారి సేవలు చిరస్మరణీయం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. పరిపాలనానైపుణ్యం, ఆధునిక పోలీసింగ్‌కు ఆయన ఒక మూలస్తంభం వంటి వారు. ప్రజా సేవలో ఆయన చూపిన అంకితభావం, ధైర్యం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి” అని లోకేశ్ నివాళులర్పించారు.

విశాఖ విజయవాడ.... హీటెక్కించే రిజల్ట్స్ !

ఏపీలో మొత్తం 13 కార్పోరేషన్లకు నవంబర్ 1న పోలింగ్ జరగబోతోంది. అందులో ఉత్తరాంధ్రా గోదావరి కోస్తా రాయలసీమ జిల్లాలలో కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నవి రెండే కార్పొరేషన్లు అని అంటున్నారు. దానికి కారణాలు అనేకం ఉన్నాయి. ఏపీలో అతి పెద్ద కార్పొరేషన్ గా విశాఖ ఉంది. 120 వార్డులు అంటే ఏపీలో మరెక్కడా లేవు. అలాగే టాప్ టెన్ కార్పోరేషన్లలో దేశంలో ఒకటిగా జీవీఎంసీ ఉంది. ఆదాయంలో అభివృద్ధిలో అలాగే ఏపీలో మెగా సిటీగా విశాఖ ఉంది. విశాఖ మీద ఏ ప్రభుత్వం ఉన్నా ప్రత్యేక ఫోకస్ పెడుతుంది. దాంతో విశాఖను గెలుచుకోవాలని పట్టుదలతో రాజకీయ పక్షాలు చూస్తాయి. ఇక తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే విశాఖ ఒక సెంటిమెంట్ గా ఉంది. 1987లో తొలిసారి ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరిగినపుడు టీడీపీ మేయర్ సీటుని గెలుచుకుంది. అది జరిగిన తరువాత దాదాపు నాలుగు దశాబ్దాల టీడీపీ విశాఖ మేయర్ పీఠం కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. అందుకే ఈసారి కూటమి పార్టీలు కోరినా ఇవ్వకుండా తానే పోటీ పడుతోంది.

ఎపుడూ భిన్నంగానే :

విశాఖ ఓటర్లు ఎప్పుడూ భిన్నంగా తీర్పు ఇస్తారు. వారు అభివృద్ధిని కోరుకుంటారు. దానితో పాటు ప్రశాంతత ఈ ప్రాంతం స్పెషాలిటీ. అందుకే రాజకీయ పక్షాలు కూడా ఇక్కడ సాఫీగానే ప్రచారం చేస్తూ వస్తాయి. టీడీపీ కూటమికి అయితే తమకు మేయర్ పీఠం కచ్చితంగా దక్కుతుందని నమ్మకం ఉంది. పైగా జీవీఎంసీ పరిధిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా కూటమికి చెందిన వారే. దాంతో గెలుపు నల్లేరు మీద నడక అని భావిస్తున్నా ఎక్కడా తగ్గడం లేదు, ఎందుకంటే ప్రజా క్షేత్రంలో పోరు ఎప్పటికప్పుడు వెరైటీగానే ఉంటుంది. పైగా 18 లక్షల ఓటర్లు ఓటు వేయబోతున్నారు. 2024 తరువాత కొత్త ఓటర్లు, జెన్ జీలు ఉన్నారు.

వైసీపీ గట్టిగానే :

వైసీపీ కూడా విశాఖ మేయర్ సీటు విషయంలో గట్టిగానే పోటీ పడుతోంది. తమకు బలం ఉందని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోంది. అభ్యర్థి విషయంలో వైసీపీ సక్సెస్ అయింది. ఎమ్మెల్సీగా ఉన్న వరుదు కళ్యాణిని నిలబెట్టి జనానికి పరిచయం ఉన్న బీసీ మహిళతో రాజకీయంగా ముందుకు సాగుతోంది. ప్రధానంగా కూటమి ప్రభుత్వం మీద వచ్చే యాంటీ ఇంకెంబెన్సీ మీదనే వైసీపీ ఆశలు పెట్టుకుంది. అలాగే కూటమిలో లుకలుకలు ఉంటే అవి తమకు ఎంతో కొంత అనుకూలిస్తాయేమో అన్నది కూడా వైసీపీలో ఎక్కడో ఉంది అని అంటున్నారు. దాంతో తీర్పు విషయంలో ఉత్కంఠ ఉంది అంటున్నారు.

వంగవీటి బ్రాండ్ తో :

ఇక విజయవాడ మీద అందరి చూపు ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తే మరో తీర్పుగా దీనిని చూడాలి. పుష్కర కాలం తరువాత ప్రత్యక్ష ఎన్నికల్లో వంగవీటి రాధాక్రిష్ణ మేయర్ సీటుకు పోటీగా ఉన్నారు. ఆయన జనసేన నుంచి బరిలో ఉండడం రాజకీయంగా సామాజికపరంగా మరో ఆసక్తిని పెంచే పరిణామం. అలాగే వంగవీటి బ్రాండ్ పొలిటికల్ గా ఎపుడూ గట్టిగానే పనిచేస్తుంది. ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ అవుతుందని కూటమి నమ్మకంగా ఉంది. టీడీపీ జనసేన కలసికట్టుగా బరిలోకి దిగుతోంది కాబట్టి రిజల్ట్ ఇక్కడ రీ సౌండ్ చేస్తుంది అంటున్నారు.

ఏబీవీ ఎంట్రీతో :

ఇక వైసీపీ నుంచి మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పోటీకి దిగారు. బీసీ ఓటు తో వైసీపీ ఇక్కడ ట్రంప్ కార్డునే వాడుతోంది. బీసీలు వలస వచ్చి నివాసం ఉంటున్న వారు మైనారిటీలు తమ వైపు అని వైసీపీ భావిస్తోంది. ఇక మేయర్ గా అయిదేళ్ళు పనిచేసిన భాగ్యలక్ష్మి అందరికీ తెలిసిన వారుగా ఉంటారు కాబట్టి ప్లస్ అవుతుందని ఊహిస్తోంది. అయితే రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఎంట్రీతోనే అసలు ఇంట్రెస్ట్ మొదలైంది. ఆయన ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆయన ప్రభావం ఎంత ఉంటుంది, ఏ మేరకు ఉంటుంది అన్నదే చర్చగా ఉంది. అలాగే ఆయన తీసుకునే ఓట్లు ఎవరికి నష్టం చేకూరుస్తాయి అన్నది మరో చర్చ. ఆయన ఎంట్రీతో వైసీపీ నష్టపోతుంది అని ఒక విశ్లేషణ ఉంటే టీడీపీకి కొంత ఇబ్బంది అని మరో చర్చగా ఉంది. ఏది ఏమైనా విజయవాడ అంటే రాజకీయ రాజధాని, ఇక్కడ మేయర్ అంటే నగర ప్రథమ పౌరుడు. అందువల్ల ఈ ఎన్నిక మీద ఏపీ మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అలా ఏపీలో విశాఖ విజయవాడ ఎన్నికల ఫలితాలు అయితే హీటెక్కించబోతున్నాయని అంటున్నారు.

ఆ క్రెడిట్ అతనికే దక్కుతుంది: అభిషేక్ శర్మపై యువరాజ్ సింగ్ ప్రశంసలు

- అభిషేక్ శర్మ కష్టానికి తగిన ఫలితం దక్కిందన్న యువరాజ్
- టీ20 ర్యాంకింగ్స్‌లో మళ్లీ నెం.1 స్థానానికి చేరిన అభిషేక్
- న్యూజిలాండ్‌పై 38 బంతుల్లో 113 పరుగులు చేసిన యంగ్ ఓపెనర్
- టీ20ల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారతీయుడిగా కోహ్లీని అధిగమించిన అభిషేక్
- ఆధునిక క్రికెటర్లు రాణించడానికి స్పోర్ట్స్ సైన్స్ కారణమన్న యువీ

టీమిండియా యువ సంచలనం, లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌పై మాజీ ఆల్‌రౌండర్, అతని మెంటార్ యువరాజ్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. అభిషేక్ కఠోర శ్రమ వల్లే అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ స్థాయికి ఎదిగాడని, టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి నెం.1 స్థానాన్ని దక్కించుకోవడం వెనుక అతని కృషి అమోఘమని అన్నాడు.ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో అభిషేక్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడిన విషయం తెలిసిందే. అక్టోబర్ 27న వెల్లింగ్‌టన్‌లో జరిగిన ఆ మ్యాచ్‌లో కేవలం 38 బంతుల్లోనే 113 పరుగులు చేసి భారత్‌కు 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందించాడు. ఈ ఇన్నింగ్స్‌తో భారత్ 3-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.ఒక కార్యక్రమంలో మాట్లాడిన యువరాజ్, అభిషేక్ విజయం గురించి ప్రస్తావించాడు. "అభిషేక్ శర్మ 30, 34 బంతుల్లో సెంచరీలు చేశాడు. ఇదంతా అతని కఠోర శ్రమకు ఫలితం అని నేను భావిస్తున్నాను. ఈ స్థాయికి రావడానికి అతను చాలా కష్టపడ్డాడు. ఇప్పుడు ప్రపంచ క్రికెట్‌లో మళ్లీ నెం.1 స్థానానికి చేరుకున్నాడు. ఆ క్రెడిట్ అంతా అతనికే దక్కుతుంది" అని ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ వివరించాడు.ఈ సెంచరీతో టీ20 ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు (11) చేసినద

భారతీయ క్రికెటర్‌గా అభిషేక్ శర్మ నిలిచాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ (10) రికార్డును అధిగమించాడు. ప్రపంచవ్యాప్తంగా ఈ జాబితాలో క్రిస్ గేల్ (22), బాబర్ అజామ్ (13) తర్వాత మూడో స్థానంలో ఉన్నాడు.భారత ఆటగాళ్లలో, ముఖ్యంగా వైట్-బాల్ క్రికెట్‌లో వస్తున్న మెరుగుదలను కూడా యువీ ప్రశంసించాడు. మెరుగైన రికవరీ పద్ధతులు, స్పోర్ట్స్ సైన్స్ కారణంగా ఆటగాళ్లు గాయాల నుంచి త్వరగా కోలుకుంటున్నారని, తమ ప్రదర్శనను మెరుగుపరుచుకుంటున్నారని తెలిపారు. మొత్తం మీద, తన మెంటార్ అయిన యువరాజ్ మార్గదర్శకత్వంలో అభిషేక్ శర్మ అద్భుతంగా రాణిస్తూ టీమిండియాలో కీలక ఆటగాడిగా ఎదుగుతున్నాడు.

అమ్మ చెప్పిన నెంబర్.. రోహిత్ శర్మ 'జెర్సీ నెంబర్ 45' వెనుక కథ ఇదే!

- తన జెర్సీ నెంబర్ 45 వెనుక ఉన్న కథను పంచుకున్న రోహిత్ శర్మ
- అండర్-19లో 19వ నెంబర్ జెర్సీతో ఆడినట్లు వెల్లడి
- రాహుల్ ద్రావిడ్ కారణంగా ఆ నెంబర్‌ను వదులుకున్నట్లు తెలిపిన హిట్ మ్యాన్
- అమ్మ సలహాతో 4+5=9 అయ్యేలా 45 నెంబర్‌ను ఎంచుకున్నట్లు వివరణ

టీమిండియా 'హిట్ మ్యాన్' రోహిత్ శర్మ తన ఐకానిక్ జెర్సీ నెంబర్ 45 వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను అభిమానులతో పంచుకున్నాడు. తాను హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ' అనే గేమింగ్ రియాలిటీ షోలో ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ జెర్సీ నెంబర్‌ను ఎంచుకోవడం వెనుక తన తల్లి పాత్ర కీలకమని రోహిత్ తెలిపాడు.ఈ షోలో నటుడు రాహుల్ లోహాని.. "సర్, 45 నెంబర్ జెర్సీ చూడగానే హిట్ మ్యాన్ వచ్చాడని అందరికీ అర్థమవుతుంది. కానీ మీరు ఈ నెంబర్‌నే ఎందుకు ఎంచుకున్నారు?" అని ప్రశ్నించారు. దీనికి రోహిత్ బదులిస్తూ, తొలినాళ్లలో అండర్-19 ఆడుతున్నప్పుడు తనకు 19వ నెంబర్ జెర్సీ కేటాయించారని చెప్పాడు. ఆ నెంబర్ అంటే ఇష్టంతోనే ఆడానని, కానీ ఆ తర్వాత సీనియర్ జట్టులోకి వస్తే ఆ నెంబర్‌ను కొనసాగించలేవని ఒకరు చెప్పారని గుర్తుచేసుకున్నాడు. అప్పట్లో టీమిండియా కెప్టెన్‌గా ఉన్న రాహుల్ ద్రావిడ్ 19వ నెంబర్ జెర్సీతో ఆడేవారని, అందుకే ఆ నెంబర్‌ను వదులుకోవాల్సి వచ్చిందని వివరించాడు."ఆ నెంబర్‌తో ఆడలేనని తెలియగానే, వెంటనే హోటల్‌కు వెళ్లి మా అమ్మకు ఫోన్ చేశాను. ఏ నెంబర్ తీసుకోవాలో చెప్పమని అడిగాను. అప్పుడు అమ్మ 'న్యూమరాలజీ ప్రకారం 9 వచ్చేలా చూసుకో, నీకు మంచిది' అని సలహా ఇచ్చింది" అని రోహిత్ తెలిపాడు. అయితే 9వ నెంబర్ అప్పటికే వేరొకరు తీసుకున్నారని, 27 (2o7=9) తీసుకోవడం ఇష్టం లేదని చెప్పాడు. "అదే సమయంలో 4, 5 అంకెలు పక్కపక్కన ఉంటే బాగుంటుందనిపించింది. ఈ విషయాన్ని అమ్మకు చెప్పి, 4o5 కలిపితే 9 వస్తుంది కదా అని ఒప్పించాను. అలా '45' నెంబర్‌ను ఎంచుకున్నాను" అంటూ తన జెర్సీ వెనుక ఉన్న కథను రోహిత్ వివరించాడు.కాగా, 'ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ' కార్యక్రమం సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్‌లో ప్రసారం అవుతుండగా, సోనీ లివ్ యాప్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

260 పరుగుల లక్ష్యం ముందు భారత్ తడబాటు.. న్యూజిలాండ్ ఘన విజయం

భారత్‌పై న్యూజిలాండ్‌కు 87 పరుగుల విజయం

కివీస్ స్కోరు 259/7.. భారత్ 172/9

లక్ష్య ఛేదనలో తడబడ్డ భారత బ్యాటర్లు

ఫిలిప్స్ 49 బంతుల్లో 107 పరుగులు

ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 3-1

న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో టీ20లో భారత జట్టుకు ఘోర పరాజయం ఎదురైంది. గ్లెన్ ఫిలిప్స్ (107; 49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సర్లు), మైకేల్ బ్రేస్‌వెల్ (65; 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక ఇన్నింగ్స్‌లతో చెలరేగడంతో తొలుత న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 259 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు తడబడటంతో 20 ఓవర్లలో 9 వికెట్లకు 172 పరుగులకే పరిమితమైంది. దీంతో కివీస్ 87 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 3-1కి తగ్గింది.

టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అయితే న్యూజిలాండ్ బ్యాటర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. ఫిన్ అలెన్ (31; 17 బంతుల్లో) వేగంగా పరుగులు రాబట్టగా, డారిల్ మిచెల్ 9 బంతుల్లోనే 24 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఫిలిప్స్ భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ముఖ్యంగా నితీశ్ కుమార్ రెడ్డి వేసిన 16వ ఓవర్‌లో ఫిలిప్స్ వరుసగా నాలుగు సిక్సర్లు బాదాడు. నోబాల్‌తో కలిపి ఆ ఓవర్‌లో 32 పరుగులు వచ్చాయి. బ్రేస్‌వెల్ కూడా ధాటిగా ఆడటంతో ఐదో వికెట్‌కు వీరిద్దరూ కేవలం 40 బంతుల్లోనే 115 పరుగులు జోడించారు. ఫిలిప్స్ సెంచరీ పూర్తి చేసుకోగా.. బ్రేస్‌వెల్ అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ 48 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు.

260 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. సంజూ శాంసన్ రెండు బంతులకే, ఇషాన్ కిషన్ మూడు బంతులకే పెవిలియన్ చేరారు. అభిషేక్ శర్మ (27), శ్రేయస్ అయ్యర్ (22) కొద్దిసేపు పోరాడినా భారీ భాగస్వామ్యం నెలకొల్పలేకపోయారు. నితీశ్ రెడ్డి 10 బంతుల్లో 21 పరుగులు చేసి దూకుడు చూపించాడు. అయితే వరుస విరామాల్లో వికెట్లు పడటంతో భారత్ 89 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో తిలక్ వర్మ (35; 35 బంతుల్లో), నమన్ ధీర్ (28; 13 బంతుల్లో) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 32 పరుగులు జోడించారు. నమన్ ధీర్ ఔటైన తర్వాత భారత పోరాటం మరింత బలహీనపడింది. తిలక్ వర్మ కూడా 19వ ఓవర్‌లో వెనుదిరగడంతో భారత్ ఓటమి ఖాయమైంది. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ నాలుగు వికెట్లు తీసి భారత పతనాన్ని శాసించాడు. మ్యాట్ ఫిషర్, మిచెల్ శాంట్నర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. నిజానికి న్యూజిలాండ్ ఫీల్డర్లు పలు క్యాచ్‌లను జార విడిచారు. లేదంటే భారత్ ఇంకాస్త ముందే ఓటమిని చవిచూసేది. అద్భుత సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ఫిలిప్స్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

బుల్లి తెర ద్వారా వెండి తెరపై అడుగు పెట్టి సుదీర్ఘ కాలంగా రంగుల ప్రపంచంలో వినోదాన్ని అందిస్తున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పుష్కర కాలం దాటింది. హిందీ సీరియల్స్, హిందీ సినిమాలతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తూ వచ్చిన ముద్దుగుమ్మకు లక్కీగా తెలుగు సినిమా 'సీతారామం' సినిమాతో హిట్ పడింది. ఆ సినిమాలో చిన్న పాత్ర కోసం మృణాల్‌ను దర్శకుడు హను రాఘవపూడి కలవడం జరిగిందని, కానీ ఆమెను చూసిన తర్వాత సీతా మహాలక్ష్మి పాత్రకు మృణాల్ అయితేనే బాగుంటుందనే నమ్మకంతో ఆమెను నటింపజేశాడు. ఆయన నమ్మకంను మృణాల్ నిలుపుకుంది, అంతే కాకుండా సీతా మహాలక్ష్మి పాత్ర గురించి ఎప్పటికీ తెలుగు ప్రేక్షకులు చెప్పుకునే విధంగా నటించి, అందంగా కనిపించి మెప్పించింది. అందుకే సీతారామం సినిమా మృణాల్ కెరీర్ లో చాలా స్పెషల్ మూవీ అనడంలో సందేహం లేదు.

టాలీవుడ్‌లో మృణాల్ ఠాకూర్‌కి...

హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్‌కి టాలీవుడ్ నుంచి మంచి ఆఫర్లు వచ్చాయి. కానీ ఈమెకు బాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకోవడం ఆసక్తి. అందుకే టాలీవుడ్‌లో వరుసగా సినిమాలు చేస్తూ కూడా బాలీవుడ్‌లో ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటుంది. తెలుగులో డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడికి మంచి హిట్ పడింది. అయితే తెలుగులో మరిన్ని సినిమాలు చేయడానికి మాత్రం ఈ అమ్మడు ఆసక్తి చూపడం లేదు అనేది కంప్లైంట్. బాలీవుడ్‌లో ఈ మధ్య కాలంలో రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాల ఫలితంతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ హిందీ సినిమాలు చేస్తూనే ఉంది. సౌత్ లో వస్తున్న ఆఫర్లను ఈమె సున్నితంగా తిరస్కరిస్తుందనే పుకార్లు వినిపిస్తున్నాయి. సౌత్ లో రాకా తర్వాత ఇప్పటి వరకు ఈమె కొత్త సినిమాను కమిట్ కాలేదు.

రాకా సినిమాలో మృణాల్...

అల్లు అర్జున్, అట్లీ కాంబోలో రూపొందుతున్న రాకా సినిమాలో ఈమె నటిస్తుందా అనే విషయంలో కూడా ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాలేదు. కొత్త సినిమాలు ఏమీ చేయక పోయినా ఎప్పటికప్పుడు అందమైన ఫోటోలు, వీడియోలతో మృణాల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా మరోసారి అందాల ఫోటోలతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 16 మిలియన్‌ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా స్కిన్ షో ఫోటోలు, అప్పుడప్పుడు ఇలాంటి అందమైన ఔట్ ఫిట్ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. స్కిన్ షో ఫోటోలు షేర్ చేస్తే వైరల్ కావడం పెద్ద వింతేమి కాదు, కానీ ఇలా నిండుగా ఉన్న ఫోటోలను షేర్ చేసిన సమయంలో కూడా వైరల్ అయితే అప్పుడు వారి బ్యూటీకి ఒక విలువ ఉన్నట్టు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

రాయల్ ఫ్రేమ్‌లో పాలక్.. గ్లామర్ ఓకే కానీ..

ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఫోటో షూట్...

స్కిన్ షో చేయకున్నా మృణాల్ ఇలాంటి ఫోటో షూట్స్ తో కూడా చూపు తిప్పనివ్వదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఒక బ్రాండ్ ప్రమోటింగ్ ఫోటో షూట్ అని తెలుస్తోంది. బెంగళూరు డైరీస్ అంటూ ఈ ఫోటోలకు ఇన్‌స్టాగ్రామ్ లో మృణాల్ కామెంట్ పెట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ఈ ఫోటోల్లో మృణాల్ ఠాకూర్ ను చూస్తూ ఉంటే కాస్త బరువు తగ్గినట్టు అనిపిస్తుందని, తన గత చిత్రాలతో పోల్చితే ఈ ఫోటోల్లో సన్నగా, చిక్కిందా అన్నట్లుగా కనిపిస్తుందని నెటిజన్స్ అంటున్నారు. మృణాల్ కెరీర్ ఆరంభంలో కాస్త ఎక్కువ బరువు కలిగి ఉండేది. అయినా కూడా చాలా అందంగా ఉండేది. అయితే కొందరు సన్నబడితే అందం తగ్గుతుందని అంటారు. కానీ మృణాల్ విషయంలో అది నిజం కాదని ఈ ఫోటోలు చూస్తే అర్థం అవుతుంది. చక్కనమ్మ చిక్కినా అందమే అన్నట్లుగా ఈ ఫోటోలకు మృణాల్ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలకు తెలుగు అభిమానులు తెలుగులో సినిమా ఎప్పుడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి మృణాల్ సమాధానం ఏంటో మరి...!

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com